Bhavani Publication Trust
https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు
The people's Verdict
తెలుగు జాతీయ దినపత్రిక
The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహావంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రిబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యులేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను
• బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు
ఆర్‌సి ఇన్‌చార్జిలు • మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు
8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 258 | హైదరాబాద్ | ఆదివారం 02 ఆగస్టు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR

## కాకరేపుతున్న

# క్రిమినల్ వేస్ట్..!

### ఈ పేరుతో పార్టీ? రాష్ట్ర రాజకీయాల్లో కలకలం

- సీఎం వ్యాఖ్యలు అస్త్రంగా..
- బీఆర్ఎస్.. బీజేపీ మీమ్స్, ట్రోల్స్
- కాక్రోచ్ తరహాలో ఉద్యమించాలని పిలుపు
- విద్యావ్యవస్థపై మాట్లాడారు: కాంగ్రెస్



**విద్యావ్యవస్థను.. అందులోని లోపాలను ఎత్తిచూపుతూ సీఎం రేవంత్‌రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలను విపక్షాలు అస్త్రంగా మలచుకునే ప్రయత్నం చేస్తున్నాయి. ఆయన చేసిన వ్యాఖ్యలు విమర్శలకు దారి తీయగా, వాటిని ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్, అలాగే బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. సీఎం యువతను కించపర్చారని రేవంత్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.**

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)

డిజిటల్ మాధ్యమాల్లో రేవంత్ వ్యాఖ్యలపై విద్యార్థుల నిరసనను ఒక రాజకీయ ఉద్యమంగా మార్చేందుకు బీఆర్ఎస్, బీజేపీ సోషల్ మీడియా విభాగాలు వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నాయి.

**కాక్రోచ్ తరహాలో..**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యల నుంచే కాక్రోచ్ జనతా పార్టీ సోషల్‌మీడియా వేదికగా పుట్టి.. సంచలం సృష్టించిన విషయం తెలిసిందే. వెన్నుచూపని ప్రధాని నరేంద్రమోదీ సైతం వారి ఉద్యమానికి తలొగ్గి కేంద్ర విద్యాశాఖ మంత్రితో రాజీనామా చేయించాల్సి వచ్చింది. ఈ క్రమంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన క్రిమినల్ వేస్ట్ అనే పదాన్ని రీ-బ్రాండ్ చేస్తూ క్రిమినల్ వేస్ట్ అనే ట్యాగ్‌ను విద్యార్థులు ఒక నిరసన చిహ్నంగా మలుచునేలా చేసేందుకు రాజకీయ పార్టీలు ప్రోత్సాహం ఇస్తున్నాయి. మేము క్రిమినల్ వేస్ట్ కాము.. నవ తెలంగాణ నిర్మాతలము అనే హ్యాష్‌ట్యాగ్‌లు, మీమ్‌లు, షార్ట్ వీడియోలతో జెన్-జీ తీవ్రస్థాయిలో రీ-కౌంటర్లు ఇస్తోంది. ఈ భావోద్వేగాన్ని ప్రతిపక్షాలు క్యాష్ చేసుకోవడానికి క్రిమినల్ వేస్ట్ పార్టీ పెట్టేలా యువజన సమూహాలను ఆన్‌లైన్ వేదికగా ప్రోత్సహించేందుకు సిద్ధమవుతున్నాయి. ప్రస్తుత జెన్-జీ తరం ఎప్పటికప్పుడు సరికొత్త నెరేటివ్‌లను సృష్టిస్తుంది. ఒక వివాదాస్పద పదాన్ని పట్టుకుని దాన్నే ఒక ఐడెంటిటీగా మార్చుకోవడం గ్లోబల్ డిజిటల్ ట్రెండ్. గతంలో కేటీఆర్, ఇతర నేతలు ఉపయోగించిన పదాలను కాంగ్రెస్ ట్రోల్ చేయగా,

- మిగతా 2వ పేజీలో



## వినాశకర దాడులు చేస్తాం

### ఇరాన్‌ను హెచ్చరించిన ట్రంప్..

### చర్చలకు తలవంచేదాకా దారుణ దాడులు

### చేస్తామని పునరుద్ఘాటన

వాషింగ్టన్/కైరో: హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ తనదైన పట్టును నిలుపుకోవడంతో అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు మరింత చిర్రెత్తిపోతోంది. దీంతో ఇకమీదట అత్యంత వినాశకర స్థాయిలో దాడులు చేస్తామని ఇరాన్‌ను ట్రంప్ తాజాగా హెచ్చరించారు. మేరీల్యాండ్‌లో క్యాంప్ డేవిడ్ ప్రెసిడెన్షియల్ రీట్రీట్ కార్యక్రమంలో తన కేబినెట్ సహచరులతో భేటీలో ట్రంప్ మాట్లాడారు. "హోర్ముజ్‌ను బేషరతుగా ఇరాన్ తెరవాల్సిందే. మధ్యవర్తిత్వం ద్వారా చర్చల ప్రక్రియ పూర్తిగా విఫలమైతే ఇరాన్‌పై మళ్లీ

- మిగతా 2వ పేజీలో



## రక్షణ రంగం బలోపేతంలో

## దోవల్ కీలకపాత్ర

### పుష్కరకాలంలో దేశ రక్షణకు ఎంతో కృషి కొనియాడిన అమిత్ షా

### దోవల్‌కు లోకమాన్య తిలక్ పురస్కారం ప్రదానం

పుణె: జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ భారత రక్షణ సామర్థ్యాన్ని గత పుష్కరకాలంలో సమున్నత స్థాయికి తీసుకెళ్లారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా కొనియాడారు. శనివారం పుణెలో జరిగిన కార్యక్రమంలో అజిత్ దోవల్‌కు అమిత్ షా 'లోకమాన్య తిలక్ నేషనల్ అవార్డ్,2026'ను ప్రదానంచేశారు. ఈ సందర్భంగా అమిత్ షా మాట్లాడారు. "రక్షణాత్మక వైఖరితోపాటు విరుచుకుపడే తత్వాన్ని దోవల్ సారథ్యంలో

- మిగతా 2వ పేజీలో



## దేశ తలరాతను నిర్ణయించేది

# జెన్ జీ, యువ ఓటర్లే

- పత్రికా స్వేచ్ఛపై ఉక్కుపాదం.. నిజాలు చెప్పేవారిని జైల్లో పెడుతున్నారు
- హేట్ స్పీచ్ బిల్లు తెచ్చే ముందు పాలకులే విద్వేష ప్రసంగాలు మానాలి: కే టీ ఆర్

రంగారెడ్డి జిల్లా, ఆగస్టు 01 (ప్రజాతీర్పు ప్రతినిధి)

వచ్చే 2029 ఎన్నికల నాటికి దేశంలో 50 శాతానికి పైగా ఓటర్లు జెన్ జీ, యువతేనని, దేశ తలరాతను నిర్ణయించేది వారేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మీడియా, రాజకీయ

- మిగతా 2వ పేజీలో

# మీడియాపై కొన్ని పార్టీల కక్ష

- వాస్తవాలు రాస్తుంటే జీర్ణించుకోలేకపోతున్నాయి
- నవ తెలంగాణ 11వ వార్షికోత్సవంలో వక్తలు
- పార్టీలు ముఖ్యం కాదు.. రాజ్యాంగం ముఖ్యం
- ప్రభుత్వం చేసే పనుల్లో లోపాలను మీడియా ఎత్తిచూపాలి: మహేశ్ గౌడ్
- నిజాలను నిర్భయంగా చెప్పే వారిపై కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారు: కేటీఆర్
- కుర్చీ ఎక్కిన తర్వాత రాజకీయ నేతల్లో అసహనం పెరుగుతోంది: కూనంనేని

హైదరాబాద్: 'ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర అత్యంత కీలకం. పత్రికలు వాస్తవాలు రాస్తుంటే కొన్ని రాజకీయ పార్టీలు మీడియాపై కక్షసాధింపు ధోరణితో వ్యవహరిస్తున్నాయి. పత్రికా స్వేచ్ఛ ఏ ప్రభుత్వానికీ ఇచ్చిన వరం కాదు. అది రాజ్యాంగబద్ధమైన హక్కు. ప్రభుత్వాలు, అధికారాలు శాశ్వతం కాదు. రాజ్యాంగమే శాశ్వతం. మీడియా

- మిగతా 2వ పేజీలో








# చెరువుల పునరుజ్జీవం

### నగరం కొత్త రూపం

- భావి తరాలకు జీవం నిండిన భవిష్యత్తును అందిస్తున్న హైడ్రా
- ఎక్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఉప్పల్ నల్లచెరువుకు కొత్తరూపు ఇచ్చినందుకు యంత్రాంగానికి అభినందన

హైదరాబాద్: "చెరువులను పరిరక్షించడం అంటే కేవలం నీటి వనరులను కాపాడటమే కాదు... భావితరాల భవిష్యత్తును భద్రపరచడం. ప్రతి చెరువును కాపాడుతూ, ప్రభుత్వ ఆస్తులను సంరక్షించుకుంటూ ముందుకు సాగుదాం" అని సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్‌లో పేర్కొన్నారు. ఇటీవలి వానలకు హైదరాబాద్‌లోని ఉప్పల్-బోడుప్పల్ మధ్యనున్న నల్లచెరువు పూర్తిస్థాయిలో నిండింది. కాలుష్య జలాలు, ప్లాస్టిక్ వ్యర్థాలతో కనిపించే చెరువును హైడ్రా అధికారులు ఆక్రమణల నుంచి విడిపించారు. దాదాపు 10 ఎకరాల్లోని నిర్మాణాలను తొలగించి, విస్తీర్ణాన్ని 70 ఎకరాలకు పెంచారు. పూడిక తొలగించి, చుట్టూ కట్ట నిర్మించారు. చెరువులోకి వరద నీరు చేరే చోట ఇన్‌లెట్‌తోపాటు రెండు స్థాయిల్లో మురుగునీటిని



## పేదల భూములు కాజేసిన వారిని

# వదిలిపెట్టం

- 2లో

- ధరణి అక్రమాల వెలికితీతకు ఫాస్ట్‌ట్రాక్ విచారణ
- నిషేధిత జాబితాలో కొత్తగా ఒక్క అంగుళమూ చేర్చలేదు
- ఎసైన్డ్ భూములపై సమగ్ర విధానం తయారీకి త్వరలో నిర్ణయం
- మీడియాతో చిట్‌చాట్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## సమష్టి కృషితోనే

# రాష్ట్రాభివృద్ధి

### 2047'లో అన్ని వర్గాలు భాగస్వాములు కావాలి

### కార్పొరేట్ సంస్థల పాత్ర కీలకం.. 'సదరన్ ఇండియా రీజినల్ కాన్ఫరెన్స్'లో శ్రీధర్‌బాబు

హైదరాబాద్, ఆగస్టు 1 : తెలంగాణ రైజింగ్- లక్ష్యసాధనలో భాగస్వామ్యం కావాలని కార్పొరేట్ సంస్థలకు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజం సమష్టిగా కృషి చేస్తేనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా(ఐసీఎస్ఐ), హైదరాబాద్ చాప్టర్

- మిగతా 2వ పేజీలో



# వినాశకర దాడులు చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

విధ్వంసకదాడుల పర్వం మొదలవుతుంది. మా దాడులను ఇరాన్ విజయవంతంగా అడ్డుకుంటుందని అస్సలు అనుకోను. ఎందుకంటే వాళ్ల నేవీ నాశనమైంది. గగనతల రక్షణ వ్యవస్థ నిరవర్యమైంది. ఈమధ్య అమెరికా దాడుల తీవ్రతను తగ్గించడంతో వాళ్లు సాయుధ శక్తిసామర్థ్యాలపరంగా కాస్తంత పుంజుకున్నారేమో. కానీ అమెరికా దాడులను తీవ్రతరంచేయనుంది. గెలవడమే మా ధ్యేయం. ఇక దాడులను తట్టుకోలేం అని ఇరాన్ కాళ్లబేరానికొచ్చేస్థాయిలో దాడులు చేస్తాం”అని ట్రంప్ ప్రకటించారు.

**కువైట్‌పై ఇరాన్ దాడులు**

అమెరికాకు మిత్రదేశంగా ఉన్న కువైట్‌పై ఇరాన్ శనివారం దాడులుచేసింది. అయితే ఇరాన్ డ్రోన్లను నేలకూల్చామని కువైట్ రక్షణశాఖ తెలిపింది. అత్యంతకీలకమైన ప్రాంతాలపై ఇరాన్ దాడులకు ప్రయతి?నంచింది. బుబియాన్ ద్వీపంలోని వాహన తయారీ కర్మాగారంపై దాడికి యతి?నంచింది. ఆ ప్రయత్నాలను మేం వమ్ముచేశాం’అని కువైట్ రక్షణశాఖ అధికార ప్రతినిధి జనరల్ అబ్బుల్‌అజీజ్ తెలిపారు. మరోవైపు ఒమన్‌లోని లీమా సమీపంలోని హార్మూజ్ జలసంధిలో ట్యాంకర్‌నౌకపై ఇరాన్ దాడిచేసిందని బ్రిటన్ నావికాదళం తెలిపింది. ఖాసాబ్ సిటీకి వాయవ్యంగా 21 నాటికల్ మైళ్లదూరంలో సముద్రజలాల్లో మరో సరుకు రవాణా నౌక సమీపంలో పేలుడు సంభవించింది. ఈ రెండు ఘటనల్లో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

# రక్షణ రంగం బలోపేతంలో దోవల్ కీలకపాత్ర

(మొదటి పేజీ తరువాయి)

భారత సాయుధ బలగాలు అందిపుచ్చుకున్నాయి. భారత విదేశాంగ విధానం బలపడటంలోనూ దోవల్ తనదైన పాత్ర పోషించారు. ప్రధాని మోదీ జాతీయ భద్రతకు సంబంధించి తీసుకున్న ప్రతి తుది నిర్ణయంలోనూ దోవల్ కీలకమైన పాత్ర పోషించారు. 2008లో నేను గుజరాత్ హోం మంత్రిగా ఉన్నప్పుడు అహ్మదాబాద్‌లో వరసబెట్టి బాంబుపేలుళ్లు జరిగాయి. నాడు సీఎం హోదాలో మోదీయే దోవల్‌కు ఈ పేలుళ్ల కారకులను కనిపెట్టాలని సూచించారు. ఈ ఘటనతోపాటు మొత్తం దేశవ్యాప్తంగా 13 బాంబుపేలుళ్ల ఘటనలను దోవల్ ఛేదించారు”అని అమిత్ షా కొనియాడారు.

**దేశసేవకు సిద్ధంగా ఉండాలి: దోవల్**

ఈ సందర్భంగా దోవల్ మాట్లాడారు. “స్వేచ్ఛ అంటే మనం ఏదైనా చేయొచ్చని నేటి యువత భావిస్తోంది. అది సబబు కాదు. స్వీయ ప్రయోజనాల కోసమేకాదు యువత దేశ ప్రయోజనాలనూ పట్టించుకోవాలి. ఏరకంగానైనా దేశ సేవ చేసేందుకు యువతరం సంసిద్ధంకావాలి. దేశ చరిత్రలోనే నేడు భారత్ సమున్నతంగా ఎదిగే సువర్ణావకాశం వచ్చింది. దీనిని మనం చేజార్చుకోవద్దు. దేశం కోసం త్యాగాలు చేసేందుకు సిద్ధపడాలి. తిలక్ పుణెలో ప్లేగువ్యాధి ప్రబలి తన 21 ఏళ్ల కుమారుడిని కోల్పోయినా ఆయన ఈ నగరాన్ని వీడలేదు. నగరసేవకు ప్రాధాన్యతనిచ్చారు. యువత చిన్నపాటి వ్యక్తిగత ప్రయోజనాలను పక్కనబెట్టి దేశ సేవ కోసం ఆలోచించాలి. స్వరాజ్యం నా జన్మహక్కు అని తిలక్ అనుకుని అక్కడితో ఆగిపోలేదు. అదే స్పృహ అందరిలో కలిగేలా స్ఫూర్తి కణికలు మండించారు”అని దోవల్ వ్యాఖ్యానించారు.

# పేదల భూములు కాజేసిన వారిని వదిలిపెట్టం

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్: ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని పేదల భూములు, ప్రభుత్వ భూములను అక్రమంగా కాజేసిన వారిని వదిలి పెట్టబోమని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ధరణి నుంచి భూభారతి వరకు జరిగిన ప్రతి లావాదేవీని ఫాస్ట్‌ట్రాక్ విధానంలో విచారణ చేయిస్తున్నామని, తప్పు చేసిన వారిని చట్టం ముందు నిలబెట్టడం ఖాయమని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శనివారం మీడియా ప్రతినిధులతో మంత్రి ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. “గత ప్రభుత్వ హయాంలో ధరణి పోర్టల్ వేదికగా భారీ స్థాయిలో భూ అక్రమాలు, అక్రమ మ్యుటేషన్లు, ప్రభుత్వ భూముల బదిలీలకు పాల్పడ్డారు. ఈ వ్యవహారాన్ని ఆధారాలతో పరిశీలిస్తున్నాం. త్వరలో నిజాలను ప్రజల ముందుంచుతాం. నిషేధిత భూముల జాబితాపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలనూ పరిశీలిస్తున్నాం. ఎవరి హయాంలో ఎంత భూమి నిషేధిత జాబితాలో చేరింది, మేం అధికారంలోకి వచ్చిన సమయానికి ఎంత నిషేధిత భూమి ఉంది. ఎవరు, ఎప్పుడు, ఏ కారణాలతో జాబితాలో చేర్చారు. ఆ తర్వాత ఎందుకు తొలగించారు.. అనే ప్రతి అంశంపై సమగ్ర విచారణ జరుగుతోంది. కొత్తగా ఒక్క అంగుళం కూడా జాబితాలో చేర్చలేదు. హైకోర్టు ఆదేశాల మేరకే ధరణి పోర్టల్‌లో ఉన్న జాబితానే కోర్టుకు సమర్పించాం. వివాదాలు లేని ప్రైవేట్ ఆస్తులను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అసత్యం.

**ఓర్వలేకే భారాస విమర్శలు**

రాష్ట్రంలోని ఎసైన్డ్ భూములపై ప్రభుత్వం అన్ని కోణాల్లో ఆలోచిస్తోంది. సమగ్ర విధానం తయారీకి త్వరలో నిర్ణయం తీసుకుంటాం. క్యూర్ పరిధిలో ప్రతిష్మాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్‌ను చూసి జీర్ణించుకోలేక భారాస నాయకులు విమర్శలు చేస్తున్నారు. గత ప్రభుత్వం రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి నాణ్యత పాటించిందనే దానికి కొల్లూరులో కురుస్తున్న ఇళ్లే నిదర్శనం. గ్రామీణ ప్రాంతాల్లోని ఇందిరమ్మ ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినా, రాష్ట్ర ప్రభుత్వం ఫైనల్ బిల్లులు చెల్లిస్తుంది. రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువల సవరణ తర్వాత అంచనాల కన్నా 10 నుంచి 20 శాతం వరకు అధికంగా రిజిస్ట్రేషన్ల రాబడి వచ్చింది. మేం అధికారంలోకి వచ్చినయేడు వార్షిక రాబడి సుమారు రూ.13 వేల కోట్లు ఉండగా, గతేడాది రూ.15 వేల కోట్లకు చేరింది. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.18 వేల కోట్లకు చేరుకునే అవకాశం ఉంది” అని పేర్కొన్నారు.

# క్రిమినల్ వేస్ట్..!

(మొదటి పేజీ తరువాయి)



ఇప్పుడు కాంగ్రెస్ సీఎం వ్యాఖ్యలను బీఆర్ఎస్ అస్త్రంగా మార్చుకుంది. డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై విద్యార్థులు ఆత్మగౌరవ నిరసనలు తెలుపడానికి ప్రతిపక్ష పార్టీలు వెనకుండి బ్యాకింగ్, టెక్నికల్ సపోర్ట్, ట్రెండింగ్ ప్రోత్సాహాన్ని అందించడం ఖాయంగా కనిపిస్తోంది. రేవంత్ అన్నది విద్యార్థులనా.. లేక.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇంజనీరింగ్ విద్యార్థులను ఉద్దేశించి క్రిమినల్ వేస్ట్ అంటూ వ్యాఖ్యానించారని బీఆర్ఎస్, బీజేపీ ఆరోపిస్తున్నాయి. కానీ, ఆయన వ్యాఖ్యల వెనుక ఉన్న అసలు ఉద్దేశం విద్యాసంస్కరణలేనని కాంగ్రెస్ వర్గాలు సమర్థిస్తున్నాయి. డిగ్రీలు ఉన్నా స్కిల్స్ లేని విద్యార్థులను తీర్చిదిద్దడానికి జర్మనీ, ఫిన్లాండ్ మోడల్స్‌లో మొదటి రెండేళ్లు బేసిక్ విద్య, చివరి రెండేళ్లు ప్రాక్టికల్ విదేశీ లాంగ్వేజెస్, అప్రెంటిస్‌షిప్ నైపుణ్యాలు ఇవ్వడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వారు పేర్కొంటున్నారు. మొత్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా దానిని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు అటు బీఆర్ఎస్.. ఇటు బీజేపీ ప్రయత్నిస్తున్నాయి. ఇదే క్రమంలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా యువత కూడా ఆకస్మాత్తుగా ఆందోళనలు చేస్తోంది. నిరుద్యోగులు రోడ్డెక్కుతూనే ఉన్నారు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని విపక్షాలు.. అధికార పార్టీ తమ వ్యూహాలను రూపొందిస్తున్నాయి.

# మీడియాపై కొన్ని పార్టీల కక్ష

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వాల మంచి పనులను ప్రజలకు తెలియజేయడంతోపాటు తప్పులను ఎత్తిచూపే బాధ్యత కూడా నిర్వర్తించాలి. ప్రస్తుతం దేశంలో మీడియా స్వేచ్ఛ హరించబడుతోంది. ప్రశి?నస్తే దేశద్రోహిగా ముద్ర వేయడం, మీడియాపై ఒత్తిళ్లు తీసుకురావడం జరుగుతున్నాయి. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదు’అని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. శనివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నవ తెలంగాణ 11వ వార్షికోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీపీఎం కార్యదర్శి జాన్‌వెస్లీ, సీపీఎం నేత తమ్మినేని వీరభద్రం, పత్రికా సంపాదకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ మీడియా సంస్థలు కార్పొరేట్ గుప్పిట్లోకి వెళితే నిజాలు మరుగునపడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను హరిస్తోందని, దేశంలో విభిన్న అభిప్రాయాలను అణచివేసే పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై విమర్శలు గుప్పిస్తూ అధికారం కోసం ఎంత దూరమైనా వెళ్లే రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం చేసే పనుల్లో లోపాలను మీడియా ఎత్తిచూపాలని, సూచనలు ఇవ్వాలని పేర్కొన్నారు. వార్తను వార్తగా రాసే పరిస్థితి లేకుండా పోయిందని, నిజాలను నిర్భయంగా చెప్పేవారిపై కేసులు పెట్టి జైళ్లకు పంపుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఢిల్లీలో యువత చేపట్టిన ఆందోళనలు కొత్త తరానికి సమాజంపై ఉన్న నిబద్ధతను చాటాయని, ఆ ఉద్యమాలు తమకు కొత్త దారిని చూపించాయని చెప్పారు. కేంద్రమంత్రి తనయుడిపై వచ్చిన లైంగిక దాడి ఆరోపణలు, లగచర్ల ఘటన, హెచ్‌సీయూ భూముల వ్యవహారం వంటి అంశాలకు ప్రధాన మీడియా తగిన ప్రాధాన్యం ఇవ్వలేదని విమర్శించారు. ప్రభుత్వంలో ఉన్నవారు ముందుగా హేట్ స్పీచ్‌ను మానేయాలని, ఆ తర్వాతే హేట్ స్పీచ్‌పై చట్టాలు తీసుకురావాలని సూచించారు. జాన్‌వెస్లీ, కూనంనేని మాట్లాడుతూ పత్రికలు ప్రజలకు అండగా నిలవాలని కోరారు. దోపిడీదారుల నుంచి పేదలకు మేలు జరిగేలా చూడాలన్నారు. కేంద్రం అనుసరిస్తున్న విధానం సరికాదని చెప్పారు. అధికారంలోకి వచి?చన తర్వాత రాజకీయ నేతల్లో మీడియాపై అసహసం పెరిగిపోతుందన్నారు.

# దేశ తలరాతను నిర్ణయించేది జెన్ జీ, యువ ఓటర్లే

(మొదటి పేజీ తరువాయి)

పార్టీలు, ప్రభుత్వాలు కొత్త తరాన్ని అర్థం చేసుకుని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమను తాము మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో పత్రికా స్వేచ్ఛ క్రమంగా హరించబడుతోందని, నిజాలు చెప్పేవారిని జైళ్లకు పంపుతున్నారని, ప్రభుత్వాలు మీడియాను నియంత్రించే ప్రయత్నాలు చేస్తున్నాయని విమర్శించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం నిర్వహించిన నవతెలంగాణ 11వ వార్షికోత్సవం సందర్భంగా “రాజ్యాంగంప్రజాస్వామ్యంపత్రికా స్వేచ్ఛ“ అంశంపై జరిగిన సెమినార్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు అధ్యక్షత వహించిన ప్రభాకర్, నవతెలంగాణ సంపాదకులు రమేష్, సీపీఎం మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రం, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కోనంనేని సాంబశివరావు, ఎమ్మెల్యే ముఠా గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవతెలంగాణ యాజమాన్యం, సంపాదకీయ విభాగం, రిపోర్టర్లు, డెస్క్ సిబ్బంది, ఫొటోగ్రాఫర్లు, ఉద్యోగులందరికీ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ఏర్పాటుకు అనంతరం ప్రజాస్వామిక దృక్పథంతో కొత్త పేరుతో ప్రారంభమైన నవతెలంగాణ 11 వసంతాలు పూర్తి చేసుకోవడం అభినందనీయమన్నారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ఉనికి కోసం పోరాడుతుండగా, సోషల్ మీడియా ప్రభావం వేగంగా పెరుగుతోందన్నారు. రాయిటర్స్ అధ్యయనం ప్రకారం 18 నుంచి 24 ఏళ్ల యువతలో 56 శాతం మంది వార్తాపత్రికలు చదవడం లేదని, సోషల్ మీడియా ద్వారానే వార్తలు తెలుసుకుంటున్నారని పేర్కొన్నారు. నేటి తరం వార్తలను తమకు అవసరమైనప్పుడు మాత్రమే వినియోగిస్తోందని, మీడియా కూడా కాలానికి అనుగుణంగా మారకపోతే వెనుకబడిపోతుందని హెచ్చరించారు. ఢిల్లీలో ఇటీవల యువత చేపట్టిన ఆందోళనలు సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా సాగాయని, కొత్త తరానికి దేశం, సమాజం పట్ల అపారమైన కమిట్‌మెంట్ ఉందని ఆ ఉద్యమం నిరూపించిందన్నారు. ప్రధాన మీడియా పట్టించుకోకపోయినా యువత దేశవ్యాప్తంగా చర్చను మార్చగలిగిందని వ్యాఖ్యానించారు. దేశంలో మీడియా స్వేచ్ఛపై ఆంక్షలు పెరుగుతున్నాయని, మీడియా మేనేజ్‌మెంట్, హెడ్‌లైన్ మేనేజ్‌మెంట్, నెరేటివ్ మేనేజ్‌మెంట్ ద్వారా ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. వార్తను వార్తగా రాసే పరిస్థితి లేకుండా పోయిందని, కేంద్రమంత్రి కుమారుడిపై వచ్చిన లైంగిక దాడి ఆరోపణలు, లగచర్ల ఘటన, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అంశాలను ప్రధాన మీడియా నిర్లక్ష్యం చేసిందని అన్నారు.

ప్రభుత్వంలో ఉన్నవారే ముందుగా విద్వేష ప్రసంగాలు మానేసిన తర్వాతే హేట్ స్పీచ్ బిల్లు తీసుకురావాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్‌తో పాటు ప్రధాన మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలపై కూడా ఫ్యాక్ట్ చెక్ జరగాలని అన్నారు. ప్రగతి భవన్‌లో 152 బెడ్‌రూమ్‌లు ఉన్నాయనే ప్రచారం, కాళేశ్వరం ప్రాజెక్టుపై తప్పుడు ఆరోపణలు, ఫోన్ ట్యాపింగ్ అంశాల్లో జరిగిన ప్రచారాలను ఉదాహరణగా ప్రస్తావించారు.

మీడియా అధికారాన్ని చూసి భయపడడం ప్రారంభిస్తే ప్రజాస్వామ్యం బలహీనపడుతుందని పేర్కొన్న కేటీఆర్, మంచి జరిగితే మంచిగా, తప్పు జరిగితే తప్పుగా నిర్భయంగా రాయాలని మీడియాకు సూచించారు. నవతెలంగాణ ప్రజా సమస్యలపై ఇన్వెస్టిగేటివ్ కథనాలు, ఫ్యాక్ట్ చెకింగ్‌కు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని ఆకాంక్షించారు.

# సమష్టి కృషితోనే రాష్ట్రాభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

ఆధ్వర్యంలో హైదరాబాద్ కొండాపూర్‌లోని తెలంగాణ కాంట్రాక్టర్స్ కల్చరల్ క్లబ్‌లో రెండు రోజులు నిర్వహించనున్న 50వ సదరన్ ఇండియా రీజినల్ కాన్ఫరెన్స్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ కార్యక్రమాన్నిశనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ‘తెలంగాణ రైజింగ్– అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని, సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యంతో సాకారమయ్యే అభివృద్ధి విజన్ అని వివరించారు. ఆర్థిక వృద్ధితో పాటు సామాజిక పురోగతి సమాంతరంగా సాగేలా, ఆవిష్కరణల ద్వారా ఉపాధి అవకాశాలు సృష్టించేలా, అభివృద్ధి ప్రతి నియోజకవర్గానికి, దాని ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా ఈ బృహత్తర ప్రణాళిక రూపొందించా మన్నారు. ఈ లక్ష్య సాధనలో పరిశ్రమలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ రంగం భాగస్వామ్యానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తుందన్నారు. సీఎస్ఆర్ ద్వారా సమాజంలో మార్పు తెచ్చే కార్యక్రమాల అమలుకు, పరిశ్రమల స్థాపనకు సంబంధించి ప్రతి దశలోనూ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు భాగస్వామిగా, సహాయకారిగా ఉంటుందని మంత్రి భరోసానిచ్చారు.

**వ్యాపార వృద్ధి కూడా ముఖ్యమే**

ఏఐ, డేటా గవర్నెన్స్, సైబర్ భద్రత వంటి అంశాలు కార్పొరేట్ ప్రపంచంలో కొత్త సవాళ్లుగా మారుతున్న నేపథ్యంలో కంపెనీ సెక్రటరీలు కేవలం కంప్లయన్స్ నిపుణులుగా కాకుండా స్ట్రాటజిక్ బోర్డ్ అడ్వైజర్లుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కంపెనీలు కేవలం లాభార్జనే కాకుండా.. సస్టైనబుల్, ఎథికల్ వ్యాపార వృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు.

# భవిష్యత్ ఆలోచనతో దూసుకెళ్తున్న శక్తి ఏపీ

**మూడు పర్యటనల్లో రూ.2 లక్షల కోట్ల ప్రాజెక్టులు ప్రారంభించడమే నిదర్శనం**

**అభివృద్ధికరాష్ట్రం కోసం చంద్రబాబు రేయింబవళ్లూ కష్టపడుతున్నారు**

భోగాపురం నుంచి ప్రత్యేక ప్రతినిధి



నృత్య స్వాగతం: థింసా నృత్యాన్ని ప్రత్యేక వాహనంపై నుంచి వీక్షిస్తున్న ప్రధాని మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్, పీవీఎన్ మాధవ్ ఏపీ ఎప్పుడూ దూరదృష్టితో, భవిష్యత్ ఆలోచనలతో ముందుకు సాగే రాష్ట్రం. ఇక్కడి య?ువత ఐటీ, సాఫ్ట్‌వేర్ రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటారు. వారి ప్రతిభను, ఏపీ అభివృద్ధి శక్తితో అనుసంధానించాలన్నది మా లక్ష్యం. ఇక్కడి ప్రతిభావంతులైన యువత సామర్థ్యం దేశానికి ఉపయోగపడాలి. విమానాశ్రయంలో తొలిసారి ల్యాండ్ అయిన ప్రధాని మోదీ విమానం అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి, ముఖ్యంగా ఉత్తరాంధ్ర ఆర్థిక పురోభివృద్ధికి ‘రన్‌వే’లా, ఇక్కడి యువత ఉజ్వల భవితకు ‘లాంచ్ ప్యాడ్’లా పనిచేస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభిలషించారు. శనివారం విమానాశ్రయం ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి, స్వర్ణాంధ్ర విజన్‌కు ఇది చాలా కీలకమైన రోజుగా అభివర్ణించారు. ‘ఈ రోజు రాష్ట్రంలో రూ.18 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశాం. అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు రహదారుల అనుసంధానాన్ని మెరుగుపరిచే పలు ప్రాజెక్టులు అందుబాటులోకి వచ్చాయి. వాటిలో ఇంధన భద్రతకు సంబంధించిన కీలక ప్రాజెక్టులు కూడా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపథంలో ఎంత వేగంగా దూసుకెళ్తోందో చెప్పేందుకు ఈ ప్రాజెక్టులే నిదర్శనం. మీ అందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు’ అని ప్రధాని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతి రంగంలో ఎంత వేగంగా అభివృద్ధి జరుగుతోందో చెప్పేందుకు గత మూడు రాష్ట్ర పర్యటనల్లో తాను రూ.2 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు ప్రారంభించడమే నిదర్శనమన్నారు. ‘ఈ రోజు ప్రారంభమైన, శంకుస్థాపన చేసిన ప్రతి ప్రాజెక్టూ స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ సంకల్పాన్ని సాకారం చేయడంలో కీలక భూమిక పోషిస్తాయి. ఏపీ అభివృద్ధి



# చెరువుల పునరుజ్జీవం

(మొదటి పేజీ తరువాయి)?

సహజసిద్ధంగా వడపోసే కుంటలను నిర్మించారు. ఫలితంగా... నల్లచెరువు జలకళను సంతరించుకుంది. హైడ్రా అధికారులు అలుగును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేశారు. దాదాపు రూ.20 కోట్లు వెచ్చించామని, త్వరలోనే సుందరీకరణ పనులను పూర్తి చేస్తామంటూ వారు చెరువు ఫొటోలను ఎక్స్‌లో పోస్టు చేయగా... సీఎం వాటిపై స్పందించారు. “చెరువుల పునరుజ్జీవంతో రూపురేఖలు మారుతున్న మన హైదరాబాద్‌ను చూడటం నాకెంతో సంతృప్తినిచ్చింది. హైదరాబాద్ క్యూర్ పరిధిని బాగు చేస్తూ.. చెరువులకు జీవం పోస్తూ.. భావితరాలకు జీవం నిండిన భవిష్యత్తును హైడ్రా అందిస్తోంది. ఉప్పల్ నల్లచెరువు పునరుజ్జీవానికి అహర్నిశలు శ్రమించిన హైడ్రా అధికారులకు, సిబ్బందికి నా అభినందనలు. ప్రతి చెరువును కాపాడుతూ... ప్రతి అంగుళం ప్రజల ఆస్తిని సంరక్షిస్తూ ముందుకు సాగుతాం” అని ఆ పోస్ట్‌లో సీఎం వివరించారు.

**వాకింగ్ ట్రాక్.. సైకిల్ ట్రాక్.. ఓపెన్ జిమ్ రాబోతున్నాయ్**

మొన్నటి వరకు ఉప్పల్ నల్లచెరువు అంటే కలుషిత నీరు, దుర్గంధానికి ఆలవాలంగా ఉండేది. ఇప్పుడు వాన నీటితో కళకళలాడుతోంది. ఆ స్థాయిలో తటాకం రూపురేఖలు మారిపోయాయి. మొదటి దశలో హైడ్రా చేపట్టిన ఆరు చెరువుల పునరుజ్జీవ కార్యక్రమంలో ఈ చెరువు ఒకటి. ఏడాదిన్నర కిందట ఆక్రమణలను కూల్చి, చెరువు మొత్తం విస్తీర్ణంలో 10 అడుగుల లోతున పూడిక తొలగించారు. మరో పాతికేళ్లు చెరువులో పూడికను తీసే అవసరం తలెత్తదని హైడ్రా చెబుతోంది. నీటి నిల్వ సామర్థ్యం మూడు రెట్లు పెరిగినట్లు అధికారులు తెలియజేస్తున్నారు. చుట్టూ 100 అడుగుల వెడల్పుతో కట్ట నిర్మాణమైంది. దానిపై వాకింగ్ ట్రాక్, సైకిల్ ట్రాక్, పూల మొక్కలు, విద్యుద్దీపాలు, ఓపెన్ జిమ్, పిల్లల పార్కు, ఇతరత్రా సౌకర్యాలు రాబోతున్నాయి. సందర్శకులు చుట్టూ తిరగడం కోసం.. అలుగు వద్ద వంతెన నిర్మాణమైంది. బోటింగ్ సదుపాయాన్ని కల్పించేందుకు చెరువు మధ్యలో ఓ దీవి ఏర్పాటుచేసింది. చెరువులంటే నీటి నిల్వకే కాదని, ప్రజలకు విశ్రాంతి, ఆరోగ్యం, వినోదాన్ని అందించే వనరులుగా తీర్చిదిద్దుతున్నామని హైడ్రా వివరించింది.

**అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న రాష్ట్రం.. తెలంగాణ**

కాంగ్రెస్... 2023 డిసెంబరులో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తెలంగాణ కొత్త శిఖరాలకు చేరుకుంటోందని మరో పోస్ట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. “దేశంలోనే అత్యుత్తమ పనితీరు కనబరుస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. గత సంవత్సరం (2025–26) రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4,18,931. అంతకుముందు సంవత్సరం రూ.3,80,031 కాగా మరో రూ.38,900 పెరిగి 10.23% వృద్ధిని సాధించాం. కఠోర శ్రమ, ఆర్థిక వృద్ధిపై దృష్టి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, అన్ని రంగాలలో సమతుల అభివృద్ధి, తాత్కాలిక పద్ధతుల నుంచి విధాన ఆధారిత పాలనకు మారడం, ఎంతో శ్రద్ధతో కూడిన పని, సమీక్షలు, భాగస్వాములతో నిరంతర సంప్రదింపుల ద్వారా ఇది సాధ్యమైంది. మహిళలు, రైతులు, యువత అత్యధికంగా లబ్ధి పొందుతున్నారు. రాబోయే సంవత్సరాల్లో రాష్ట్రం మరింత గొప్ప విజయాలను సాధిస్తుంది” అని రేవంత్‌రెడ్డి వివరించారు.



## జుజ్జూర్ తండా గ్రామంలో సి ఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన సర్పంచ్ భానోతు శీరీష - మధు...

- పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ధారావత్ నరేష్...

**కురవి ఆగస్టు 01(ప్రజా తీర్పు విలేఖరి)**

కురవి మండలం లోని జుజ్జూర్ తండా గ్రామానికి చెందిన ఇద్దరికీ ధారావత్ సోమలి– భద్రు (32500/–) మరియు బానోత్ పూల – కస్నా (57500/–) లకు జుజ్జూర్ తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ధారావత్ నరేష్ ఆధ్వర్యంలో స్థానిక గ్రామ సర్పంచ్ భానోతు శిరీష–మధు,ఉప సర్పంచ్ శరత్ కుమార్ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రవి నాయక్,సురేష్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మోతిలాల్,మాన్సింగ్,జుజ్జురు తండా అభివృద్ధి ప్రదాత,సీనియర్ నాయకులు బానోత్ శ్రీరామ్ నాయక్,వెంకట్రామ్,డి.శ్రీరామ్, హాచ్చు,పార్థ, బాబురావు,కస్నా తదితరులు పాల్గొన్నారు.




## కొత్తగూడెం మోడల్ స్కూల్ భద్రతా ప్రమాణాలపై విచారణ కోరుతున్న విద్యా సంఘాలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్టు 1 (ప్రజా తీర్పు)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మేదర్ బస్తీలోని కొత్తగూడెం మోడల్ స్కూల్లో మౌలిక వసతులు, భద్రతా ప్రమాణాలు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని విద్యా సంఘాలు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. వారి వాదన ప్రకారం, పాఠశాలకు వెళ్లే మార్గం అత్యంత ఇరుకుగా ఉండటంతో అగ్నిప్రమాదం లేదా ఇతర అత్యవసర పరిస్థితులు తలెత్తితే అగ్నిమాపక వాహనం సకాలంలో అక్కడికి చేరుకోవడం కష్టమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందిని అత్యవసర పరిస్థితుల్లో సురక్షితంగా బయటకు తరలించడం కూడా ఇబ్బందికరంగా మారవచ్చని పేర్కొంటున్నారు. అందువల్ల పాఠశాల భద్రతా ప్రమాణాలపై సంబంధిత శాఖలు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించాలని కోరుతున్నారు. అలాగే పాఠశాలలో విద్యార్థులు క్రీడలు ఆడేందుకు అవసరమైన ఆటస్థలం లేకపోవడం వల్ల వారి శారీరక వికాసంపై ప్రభావం పడే అవకాశం ఉందని విద్యా సంఘాలు పేర్కొంటున్నాయి. పాఠశాలకు అవసరమైన కనీస మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, అగ్నిమాపక భద్రతా చర్యలు అమలులో ఉన్నాయా అనే అంశాలను కూడా పరిశీలించాలని కోరుతున్నాయి. ఈ పాఠశాల నిర్వహణకు సంబంధించి అన్ని చట్టబద్ధ అనుమతులు, గుర్తింపులు, నిబంధనల ప్రకారం మంజూరయ్యాయా లేదా అనే అంశాన్ని జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో) వెంటనే పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాలని విద్యా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. నిబంధనల్లో ఏవైనా ఉల్లంఘనలు గుర్తిస్తే సంబంధిత నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాయి. ఈ అంశాలపై జిల్లా విద్యాశాఖ, అగ్నిమాపక శాఖ మరియు ఇతర సంబంధిత అధికారులు సంయుక్తంగా విచారణ నిర్వహించి ప్రజలకు వాస్తవాలను వెల్లడించాలని విద్యా సంఘాలు విజ్ఞప్తి చేశాయి. ఈ ఆరోపణలపై పాఠశాల యాజమాన్యం స్పందన తెలియాల్సి ఉంది.

## భవన అనుమతుల జాప్యంపై చర్యలు తీసుకోవాలి

**కోరుట్ల ఆగస్టు 01 (ప్రజాతీర్పు)**



మున్సిపాలిటీలో భవన అనుమతుల మంజూరులో జరుగుతున్న జాప్యాన్ని వెంటనే పరిష్కరించాలని యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సమాజ్‌వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ ముజాహిద్ కోరారు. భవన అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దరఖాస్తులను కారణాలు తెలియజేయకుండా పెండింగ్‌లో ఉంచడం సరికాదన్నారు. అనుమతుల జాప్యం వల్ల ప్రజలు ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించలేక ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. మున్సిపాలిటీకి రావాల్సిన అనుమతి ఫీజులు, అభివృద్ధి ఛార్జీల ఆదాయం కూడా తగ్గుతోందన్నారు. నిర్మాణ రంగంపై ఆధారపడిన మేస్త్రీలు, కార్మికులు, చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దరఖాస్తుల్లో లోపాలు ఉంటే స్పష్టంగా లిఖితపూర్వకంగా తెలియజేయాలని సూచించారు.



## బోరు మంజూరు చేయాలని ఎంపీ కి వినతి

**రామడుగు, ఆగస్టు 01 (ప్రజాతీర్పు ప్రతినిధి)**

రామడుగు మండలంలోని రుద్రారం గ్రామంలో పెద్దమ్మ గుడి సమీపంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు బోరు మంజూరు చేయాలని గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం సభ్యులు శనివారం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో తాగునీటి కొరత తీవ్రంగా ఉన్నందున పెద్దమ్మ గుడి వద్ద బోరు ఏర్పాటు చేయాలని కోరగా, ఎంపీ బండి సంజయ్ సమస్యను సానుకూలంగా పరిశీలించి బోరు మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు, శక్తి కేంద్రం ఇన్‌చార్జి కట్ట రవీందర్, సీనియర్ నాయకుడు మునిగింటి శ్రీనివాసాచారి, రుద్రారం గ్రామ బూత్ అధ్యక్షుడు యామ కొమురయ్య, కోటగిరి ప్రశాంత్ చారి, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు నెల్లి రాములు, పిట్టల ప్రవీణ్ కుమార్, పిట్టల అజయ్, యామ సంపత్, నెల్లి సంపత్, యామ శంకరయ్య, యామ సాయి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాలలో వైద్య సదుపాయాల విస్తరణకు కృషి

### ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 1**



జగిత్యాల పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయంలో శనివారం జగిత్యాల పట్టణానికి చెందిన 80 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 80లక్షల60 వేల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయ నిధి తో బీద మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక చేయూత అన్నారు. రాష్ట్రం లో అత్యధిక సీఎం సహాయ నిధి చెక్కులు జగిత్యాల కు మంజూరు కు కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలో జిల్లా నడిబొడ్డున ఉన్న ఏకైక మెడికల్ కళాశాల జగిత్యాల.

మెడికల్ కళాశాల కు అవసరమైన 600 పడకల కన్నా జగిత్యాల మెడికల్ కాలేజీ కి మాత్రం 800 పైగా పడకలు అందుబాటులో ఉండనున్నాయి. డిప్లమా ఇన్ ఈసీజీ, డయాలసిస్ ట్రైనింగ్ పారామెడికల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. నర్సింగ్ కళాశాల తో స్టాఫ్ నర్సులు అందుబాటులో ఉన్నారు. వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు మాతా శిశు ఆసుపత్రి ప్రారంభం నాడు మాజీ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి నీ ట్రామా సెంటర్ ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది...రాష్ట్రంలో ఏకైక ట్రామా సెంటర్ జగిత్యాలకు మొదటిది రానుంది. రాష్ట్రం ప్రతిపాదనలు కేంద్రానికి పంపడం జరిగింది. పాత బస్టాండ్ లో ట్రామా ,వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం.. ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ పెంచాం. పారామెడికల్ కోర్సులు ఇంకా పెంచుతాం.. ట్రామా సెంటర్ ఏర్పాటు తో రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర చికిత్స అంది ప్రాణాపాయం తప్పుతుంది అన్నారు. జగిత్యాల లో వైద్య సదుపాయాల విస్తరణ కోసం కృషి చేస్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో డి సి సి అధ్యక్షులు గాజంగి నందయ్య,ఏ ఎం సి చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి, టి పి సి సి సెక్రటరీ బండ శంకర్ ,కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ ముజీబ్,మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం గోలి శ్రీనివాస్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త మోహన్,నాయకులు సమీండ్ల శ్రీనివాస్, అడువల లక్ష్మణ్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్, కౌన్సిలర్ లుఅరవ లక్ష్మీ రాజు,దయల చంద్ర కళ శంకర్,జిల్లా,పట్టణయూత్ అధ్యక్షులు భీరం రాజేష్ ,శరత్, కౌన్సిలర్ లు,మాజీ కౌన్సిలర్ లు,పట్టణ, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యామిలీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌పై దరఖాస్తుదారులకు నిరాశ.

### తెరాస జిల్లా మైనారిటీ నాయకులు అంజాద్ పాషా.

**(పాష సయ్యద్, ప్రజాతీర్పు వేములవాడ) ఆగస్టు 01**



ఫ్యామిలీ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఖీ=జ) కోసం మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకున్న వారికి తీవ్ర నిరాశ ఎదురవుతోందని తెరాస జిల్లా మైనారిటీ నాయకులు అంజాద్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ కొరకు జి వో నెంబర్ 172 జారీ చేసిందని అయినా సంబంధిత తహసీల్దార్ కార్యాలయ అధికారులను సంప్రదిస్తే ఎఫ్ఆర్‌సీ సర్టిఫికెట్‌కు సంబంధించి తమకు ఎలాంటి సమాచారం లేదంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని ఆరోపించారు. దీంతో దరఖాస్తుదారులు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే ప్రభుత్వం, సంబంధిత అధికారులు, స్థానిక శాసనసభ్యులు స్పందించి ఎఫ్ఆర్‌సీ జారీ ప్రక్రియపై స్పష్టత ఇవ్వడంతో పాటు పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.



## పేరుకే పెద్ద ఆసుపత్రి ... ఆస్పత్రి చూసి మురువనికే పని చేస్తుంది

- పట్టించుకోని ప్రజా ప్రతినిధులు,జిల్లా అధికార యంత్రాంగం: ఎమ్మెల్యే జర చూడండి,
- ప్రభుత్వ ఆసుపత్రి ముందు బస్సు స్టాప్ ఏర్పాటు చేయాలి
- ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 1**

శనివారం 30 పడకల ఆసుపత్రిని సందర్శించి ఆస్పత్రిలో వసతుల గురించి మాట్లాడుతున్న ఎం సి పి ఐ యు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ పసుపులేటి వెంకటేష్, మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం లోని ఏడు మండలాలకు పెద్దదిక్కైనా ఈ గవర్నమెంట్ ఆసుపత్రిని పట్టించుకునే నాధుడే కరువయ్యారు ఏడు మండలాల నుండి వస్తున్న ప్రజలు నరకయాతన అనుభవిస్తున్న కూడా చోద్యం చూస్తున్న ప్రజా ప్రతినిధులు జిల్లా అధికార యంత్రాంగం గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 30 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా పెద్ద బోర్డు పెట్టారే తప్ప ఇంతవరకు వంద పడకల ఆసుపత్రిగా అప్గ్రేడ్ కాకపోవడం చాలా చాలా సిగ్గుచేటు కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలిస్తే ప్రభుత్వ ఆసుపత్రి దుస్థితి మారుతుందేమో అనుకుంటే రెండున్నర సంవత్సరాల నుండి ఎమ్మెల్యే గడ్డం వినోద్, పట్టించుకోక ఇక్కడ సరైన డాక్టర్లు లేక, గైనకాలజిస్ట్, సర్జన్లు ఉన్న డెంటల్ డాక్టర్ కూడా లేక బెల్లంపల్లి నియోజకవర్గం లోని గర్భిణీ స్త్రీలు ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్న కూడా ఇక్కడున్న నాయకులు అధికారులు చోద్యం చూస్తున్నారు ఇక్కడ ఉన్న సిబ్బందిని కూడా డిప్టేషన్ పైన వేరే ఆసుపత్రికి పంపిస్తున్నారు అదేవిధంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఆర్టీసీ బస్సులు ఆపే విధంగా బస్ స్టాప్ ను ఏర్పాటు చేయాలి బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యులను,నియమించాలని బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలకు అండగా నిలవాలని డిమాండ్ చేస్తున్నాం లేనియెడల ఎం సిపిఐ యు పార్టీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ముందు నిరాహార దీక్షలు కూడా చేపట్టడానికి వెనకాడ బొమనీ హెచ్చరిస్తున్నాం.

## సిరిసిల్ల జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**సిరిసిల్ల ఆగస్టు 01 (ప్రజాతీర్పు)**



శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల (ఆగస్ట్ 1వ తేది నుండి 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు,ర్యాలీలు,పబ్లిక్ మీటింగ్ లు,సభలు, సమావేశాలు నిర్వహించరదాని, నిబంధనలకు విరుద్దంగా డి.జే లు వినియోగించారాదని తెలిపారు, శాతిభద్రతలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు,జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు పేర్కొన్నారు.



## మూడు రోజుల ఉధృత ప్రవాహం తర్వాత నేటి నుంచి బొగత జలపాతానికి సందర్శకులకు అనుమతి

**ములుగు, ఆగస్టు 1 (ప్రజా తీర్పు ప్రతినిధి)**

ములుగు జిల్లా వాజేడు మండలంలోని ప్రసిద్ధ పర్యాటక కేంద్రం బొగత జలపాతం గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో ఉధృతంగా ప్రవహించింది. దీంతో భద్రతా కారణాల దృష్ట్యా అధికారులు సందర్శకుల ప్రవేశాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రస్తుతం నీటి ప్రవాహం కొంత మేర తగ్గడంతో పరిస్థితిని సమీక్షించిన అటవీ, పోలీసు శాఖ అధికారులు నేటి నుంచి సందర్శకులకు బొగత జలపాతాన్ని సందర్శించేందుకు అనుమతి ఇచ్చారు. అయితే జలపాతం వద్దకు వచ్చే పర్యాటకులు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నీటిలోకి దిగరాదని, ప్రమాదకర ప్రాంతాల్లో సెల్ఫీలు దిగకుండా జాగ్రత్త వహించాలని అధికారులు సూచించారు. పిల్లలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అధికారుల సూచనలను అనుసరిస్తూ సురక్షితంగా పర్యటనను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

## హైకోర్టు న్యాయమూర్తికి

**సిరిసిల్ల, ఆగస్టు 01 (ప్రజాతీర్పు)**

హైకోర్టు న్యాయమూర్తికి రాజన్న సిరిసిల్ల పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ శ్రీ ఎన్ తుకారాంజీ జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి, జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి బి.పుష్పలత, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె శనివారం స్వాగతం పలికారు. సిరిసిల్ల పర్యటనకు విచ్చేసిన ఆయనకు సిరిసిల్ల పట్టణంలోని పంచాయతీ రాజ్ అతిథి గృహంలో పుష్పగుచ్ఛాలు అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి రాధిక జైస్వాల్, సిరిసిల్ల, వేములవాడ సీనియర్ సివిల్ న్యాయమూర్తులు పి.లక్ష్మణాచారి, అజయ్ కుమార్ జాదవ్, సిరిసిల్ల జూనియర్ సివిల్ జడ్జి జి.మేఘన, ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఎస్పీ నాగేంద్రచారి చారి, తహసీల్దార్ మహేష్, తదితరులు ఉన్నారు.

# చర్మకారుల సమస్యల పరిష్కారానికి ఆగస్టు 3న 'చలో కలెక్టరేట్'

- ఇళ్ల స్థలాలు, చర్మకారుల కాంప్లెక్స్ నిర్మాణంపై వినతిపత్రం: కూసపాటి శ్రీనివాస్ మాదిగ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్టు 1 (ప్రజాతీర్పు)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న చర్మకారుల సంఘాల ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం కొత్తగూడెం బస్టాండ్ సెంటర్‌లోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో నిర్వహించారు. సమావేశంలో చర్మకారుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించి, పలువురు కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో ప్రధానంగా జిల్లా వ్యాప్తంగా ఇల్లు లేని చర్మకారుల కుటుంబాలకు ప్రభుత్వం తక్షణమే ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లా కేంద్రంలోని సూర్యా ప్యాలెస్ ఎదురుగా చర్మకారుల కోసం కేటాయించిన స్థలంలో ఆధునిక సదుపాయాలతో చర్మకారుల కాంప్లెక్స్ నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ తీర్మానాలతో పాటు మరికొన్ని ప్రజా సమస్యలకు సంబంధించిన మొత్తం ఐదు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆగస్టు 3న నిర్వహించే ప్రజావాణి (గ్రీవెన్స్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు చర్మకారుల సంఘ రాష్ట్ర జేఏసీ కన్వీనర్ కూసపాటి శ్రీనివాస్ మాదిగ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చర్మకారుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే 'చలో కలెక్టరేట్' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్న చర్మకారులందరూ, లిడ్‌క్యాప్ ద్వారా శిక్షణ పొందిన చర్మకారులు, సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై వినతిపత్రం సమర్పణ కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో చర్మకారుల సంఘ రాష్ట్ర జేఏసీ కన్వీనర్ కూసపాటి శ్రీనివాస్ మాదిగ, వేలేటి వెంకటేశ్వరరావు, యాతాకుల రాజేశ్వరి, ఇనుముల ఇర్మియా, దాసరి సారధి, లక్ష్మి, రమేష్, శ్రీనివాస్, దేవుడు రాంబాబు, తేనేటి రాంబాబు, వలస సీతారాములు, పర్లపల్లి మల్లికార్జున్, రొడ్డ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు...

# బాలల హక్కుల పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వీరయ్య

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 1**



బాలల హక్కుల పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ వీరయ్య అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, అదనపు సీనియర్ సివిల్ జడ్జి- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రామ్ మోహన్ రెడ్డి, అదనపు జూనియర్ సివిల్ జడ్జ్ కె. నిరోషా, స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ (ఎక్సైజ్) బి. కృష్ణ తేజ, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త సత్తయ్య లతో కలిసి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ, పోక్సో చట్టంపై ఏర్పాటు చేసిన ఒక్కరోజు అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో బాలల హక్కుల పరిరక్షణ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత సమాజంలో విపరీతమైన పోకడలతో చిన్న వయసులోనే దారి తప్పుతున్నారని, సోషల్ మీడియా ప్రభావం సమాజంపై పడి పిల్లలలో సైతం చెడు ప్రవర్తన కలుగుతుందని తెలిపారు. పిల్లలకు వారి హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించాలని, చెడు వ్యసనాల వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించాలని, సమాజం పట్ల బాధ్యతలను తెలియజేయాలని అన్నారు. సమ సమాజ స్థాపనలో గురువుల పాత్ర అనిర్వచనీయమైనదని, పిల్లలు, కళాశాల యువత మద్యపానం, మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉపాధ్యాయులు, అధ్యాపకులు బాధ్యతగా వారిని సన్మార్గంలో నడిచే విధంగా తీర్చిదిద్దాలని తెలిపారు. పిల్లల హక్కుల పరిరక్షణ కోసం స్పెషల్ జువైనల్ పోలీస్ యూనిట్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నతనంలోనే మంచి అలవాట్లు పిల్లలకు నేర్పించాలని, గుడ్ టచ్ - బాడ్ టచ్ పై అవగాహన కల్పించాలని తెలిపారు. పిల్లలకు వారి హక్కుల గురించి వివరించడం జరుగుతుందని, జె జె, పోక్సో చట్టాలపై పిల్లలకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నామని, బాల కార్మికులను రక్షించి వారికి నిర్బంధ విద్య అందిస్తున్నామని తెలిపారు. లైంగిక వేధింపులు, దాడులకు గురైన బాధితులను గుర్తించడం, బాధితులకు చట్టాలపై అవగాహన కల్పించడం, బాలలపై దాడులకు పాల్పడిన వారిని గుర్తించి కేసులు నమోదు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. డి.సి.పి. మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్మించబడుతుందని, బాలల హక్కులను రక్షించడం బాధ్యతగా తీసుకోవాలని, బాలలను సన్మార్గంలో నడిపించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. షీ టీమ్స్ ఆధ్వర్యంలో బాలికలకు చట్టాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని, భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి బాధితులకు న్యాయం చేయడం జరుగుతుందని, సోషల్ మీడియాలో వచ్చే అసాంఘిక అంశాలను నిరోధించి పిల్లలు చూడకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు,బాలల హక్కుల పరిరక్షణ సమితి అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఎలాంటి అనుమతులు లేకుండా మహారాష్ట్ర నుంచి గడ్డి మందుల అక్రమంగా తరలింపు

- నలుగురు నిందితుల అరెస్ట్.. రూ.1.44 లక్షల విలువైన గడ్డి మందులు, వాహనాలు స్వాధీనం

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 1**

రాంపూర్ గ్రామ శివారులోని ఎక్స్ రోడ్ వద్ద టొయోట ఇన్నోవా కార్ (ట్రా15గూం 4488) మరియు వెంకటాపూర్ గ్రామ పరిసరాల్లో ద్విచక్ర వాహనాల్లో గడ్డి మందు అక్రమంగా రవాణా చేస్తున్నట్లు నమ్మదగిన సమాచారం అందడంతో, భీమిని ఎస్సై కోటేశ్వర్ తన సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో గడ్డి మందు ప్లాస్టిక్ క్యాన్లు, ప్యాకెట్లు లభించగా వాటిని స్వాధీనం చేసుకొని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు మహారాష్ట్ర రాష్ట్రంలోని రాజుర పట్టణం నుండి ఈ గడ్డి మందులను కొనుగోలు చేసి, భీమిని మండల పరిధిలో రైతులకు అక్రమంగా,విక్రయించేందుకు తీసుకొస్తున్నట్లు వెల్లడైందన్నారు,గ్లైఫోసేట్ వంటి గడ్డి మందుల వాడకం వల్ల భూమి సారవంతం తగ్గిపోవడం, పంట దిగుబడి తగ్గడం, పర్యావరణానికి హాని కలగడం, రైతులకు చర్మ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రైతులు ప్రభుత్వం అనుమతించిన, లైసెన్సు కలిగిన ఎరువులు మరియు పురుగుమందుల దుకాణాల నుంచే మందులు కొనుగోలు చేసి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని సూచించారు. దళారుల మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని, గ్రామాల్లో ఎవరైనా అనుమతులు లేకుండా గడ్డి మందులు విక్రయిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ బి. శ్రీనివాస్ రావు, తాండూర్ సీఐ దేవయ్య, భీమిని ఎస్సై కోటేశ్వర్, టాస్క్‌ఫోర్స్ ఎస్సైలు దీకొండ రమేష్, లక్ష్మణ్ రావు, సిబ్బంది లవన్, రాజేందర్, మట్ట రమేష్, మైకాంత్, నీలిగొండ అంజయ్య, ముస్తఫా, రమేష్, కిరణ్, సుబ్బారావు పాల్గొన్నారు.

## గోదావరి ప్రవాహం తగ్గుముఖం.. ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి సీతక్క

**ములుగు ప్రజా తీర్పు ప్రతినిధి వెంకట్ ఏటూరునాగారం, ఆగస్టు 1:**

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ఉధృతంగా ప్రవహించిన గోదావరి నది ప్రవాహం ప్రస్తుతం తగ్గుముఖం పట్టడంతో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క గోదావరి నదికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరద పరిస్థితులు క్రమంగా సాధారణ స్థితికి చేరుకుంటున్న నేపథ్యంలో గోదావరి తీరంలో పూజలు నిర్వహించిన మంత్రి, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిస్థితిని సమీక్షించారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఇంకా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. వరదల సమయంలో ప్రజలకు అండగా నిలిచిన అధికారులు, పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక ప్రజాప్రతినిధులకు మంత్రి సీతక్క అభినందనలు తెలిపారు. అదే విధంగా నది ప్రవాహం తగ్గుతున్నప్పటికీ ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు కొనసాగించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇటువంటి ఇబ్బంది పడకుండా ఉండాలని గోదావరి నది ని పూజించారు . ప్రభుత్వం ప్రజల భద్రతకు అన్ని విధాలుగా కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు.



## రైతులకు పంట సాగు యాజమాన్యాల పై అవగాహన

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) ఆగస్టు 01 :**

రైతులు తమ వివిధ రకాల పంటలలో తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు, ఆరుతడి పంటలు, సాగు యాజమాన్య పద్ధతులపై జగిత్యాల జిల్లా ఎండపెల్లి మండలంలోని కొత్తపేట, రాజారాంపల్లి, పాతగూడూర్, సూరారం గ్రామల్లో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్ర, కోఆర్డినేటర్, ప్రధాన శాస్త్రవేత్త “డా. ఎ. విజయ్ భాస్కర్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పంట పొలాలలో క్షేత్రస్థాయిలో పరిశీలించి వరి , ప్రత్తి ,పసుపు , అనుములు,కూరగాయలు, మొక్కజొన్న పంటలలో అనుసరించాల్సిన సాగు యాజమాన్య పద్ధతుల గురించి తెలుపుతూ, పొలం లో నిలిచిన నీటిని తీసివేయాలని అన్నారు.వరి నాట్లు వేసేటప్పుడు కాలిబాటలు నిర్వహణతో పాటు, ముదిరిన మొక్కల పై భాగాన్ని కత్తిరించడం ద్వారా మంచి పెరుగుదల మరియు చీడపీడల నియంత్రణ సాధ్యమవుతుందని తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో రైతులు ఆరుతడి చిరుధాన్యాలు , కంది , ఆయిల్ పామ్, కూరగాయ పంటలను వేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కమల్ల మహేశ్ , వ్యవసాయ విస్తరణ అధికారిణి మౌనిక, లావణ్య, సర్పంచ్ జీరెడ్డి మహేందర్ రెడ్డి, గోపాల్,రామారావు, మల్లారెడ్డి,శంకరయ్య, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడిగా కూన కుమార్.

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్) ఆగస్టు 01**



భారతీయ జనతా పార్టీ అనుబంధ విభాగం ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడుగా ఐతిపెల్లి గ్రామానికి చెందిన కూన కుమార్ ను నియమించినట్లు బిజెపి మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కూన కుమార్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి పార్టీకి చేసిన సేవను గుర్తించి తనకు ఇచ్చిన పదవికి పూర్తిగా న్యాయం చేస్తానని మండలంలోని బీసీల అందరిలో చైతన్యం తీసుకువచ్చి బిజెపికి మద్దతు తెలియజేసే విధంగా శాయ శక్తుల కృషి చేస్తానని అన్నారు.తన నియామకానికి సహకరించిన బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు ఉపాధ్యక్షులు గుజ్జుల వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర నాయకులు కన్నం అంజయ్య మండల అధ్యక్షుడు పల్లె మోహన్ రెడ్డి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ మాజీ మండల అధ్యక్షుడు గంగుల కొమురెల్లి గార్లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## డి హెచ్ పి ఎస్ (దళిత హక్కుల పోరాట సమితి) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆగస్టు 3 న జరుగు ధర్నాను జయప్రదం చేయండి

**(అరికిల్ల జయకుమార్, ప్రజా తీర్పు, మంచిర్యాల) ఆగస్టు 1**




మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది దాగం మల్లేష్ డీ హెచ్ పీ ఎస్ జిల్లా నిర్మాణ బాధ్యులు దాగం మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులు, బడుగు, బలహీన వర్గాలు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం వాటి పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయాలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభయాస్తం దళితులకు 12 లక్షలు తక్షణమే ఇవ్వాలి, భూమిలేని నిరుపేదలకు సాగు భూములను పంపిణీ చేయాలని, అసైన్డ్ భూములకు పూర్తిస్థాయి భూమి హక్కును కల్పించాలని, రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో దళితులకు ప్రాధాన్యత ఇవ్వాలని, నిరుపేదలకు ఇంటి స్థలాలు మరియు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు .అదేవిధంగా ఎస్సీ సబ్ ప్లాన్ పథకాన్ని పునరుద్ధరించి పూర్తిస్థాయిలో అమలు చేయాలని, యువతకు ఉపాధి హామీ దళితులకు ఇండస్ట్రియల్ సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, గ్రామాల్లో బెల్ట్ షాపులను నియంత్రించాలని విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని కోరారు. ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ కల్పించాలని, ఎస్సీలకు వెంటనే బ్యాక్లాగ్ పోస్టులు ప్రకటించి నిరుద్యోగ యువతను ఆదుకోవాలని, ఇండస్ట్రియల్ రుణాల సబ్సిడీ నిధులు విడుదల చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కాంట్రాక్టు కార్మికులకు పిఎఫ్ నిధులు జమఅవ్వడం లేదు వెంటనే పిఎఫ్ డబ్బులు వారి ఖాతాలో జమ చేయాలని వారు డిమాండ్, చేశారు ఈ కార్యక్రమంలో మామిడి గోపి డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు దేవి పోచన్న, డి హెచ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం తిలక్, అంబేద్కర్ డి హెచ్ పి ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా నాయకులు దాసరి శ్రీధర్, దుర్గం దేవదాస్, బొంతల లక్ష్మీనారాయణ, రత్న రాజం, నక్క వెంకటస్వామి, కోడి వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామంలో గడ్డి మందు పిచికారి చేయించిన సర్పంచ్

**నిజాంసాగర్ / ఆగస్టు 01( ప్రజా తీర్పు ):**

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని మంగ్లూర్ గ్రామంలో కలుపు మొక్కల నివారణకు గ్రామ సర్పంచ్ నర్మల రాజు ఆధ్వర్యంలో గడ్డి మందు పిచికారి చేపట్టారు. గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా, కలుపు మొక్కల పెరుగుదలను అరికట్టేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తానని సర్పంచ్ నర్మల రాజు పేర్కొన్నారు.



## పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తుల వితరణ

**( ఎలుక భగవాన్ యాదవ్, ప్రజాతీర్పు, ఎండపల్లి) ఆగస్టు 01:**

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం జగదేవ్ పేట ప్రాథమిక పాఠశాల (అంబేద్కర్ నగర్) పాఠశాల విద్యార్థులకు సుమారుగా రూ.పదివేల విలువ గల క్రీడా దుస్తులను అదే గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ బచ్చల రాజేష్ బహుకరించి తన వితరణ భావాన్ని చాటుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్ల తిరుపతి, ఉప సర్పంచ్ కొర్రి గంగయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బచ్చల స్వామి, బచ్చల సుమన్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వనజ, ఉపాధ్యాయులు శ్రీనివాస్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## సీతారామ ప్రాజెక్టు నీటిని సింగభూపాలెం చెరువుకు అనుసంధానం చేయాలి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నీరు అందే వరకు పోరాటం కొనసాగుతుంది
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ ఆగస్టు 1 (ప్రజా తీర్పు)**

సుజాతనగర్‌లోని చింతలపూడి సత్యం భవన్‌లో శనివారం సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం గండమాల భాస్కర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు సీతారామ ప్రాజెక్టు నీరు అందే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. సిపిఎం పార్టీ గతంలో నిర్వహించిన ఉద్యమాల ఫలితంగానే దుమ్ముగూడెం ప్రాజెక్టు రూపుదిద్దుకుందని, అనంతరం దానికి సీతారామ ప్రాజెక్టుగా పేరు మార్చారని పేర్కొన్నారు. మొదట ఈ ప్రాజెక్టు ద్వారా జిల్లాలోని వేలాది ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు చెరువులు, కుంటలను నింపేలా ప్రణాళిక రూపొందించారని, కానీ ప్రస్తుతం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నీరు అందకుండా వైరా, మధిర, సత్తుపల్లి ప్రాంతాలకు మళ్లించడం అన్యాయమని విమర్శించారు. ఈ ఏడాది వర్షాభావంతో చెరువులు, కుంటలు నిండలేదని, వెంటనే సీతారామ ప్రాజెక్టు నీటిని జిల్లాలోని చెరువులకు అనుసంధానం చేయాలని, ముఖ్యంగా సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువుకు తక్షణమే నీరు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యుడు కున్సోత్ ధర్మా, మండల కార్యదర్శి వీర్ల రమేష్, గూని నాగాచందర్, భూక్య శంకర్, జ్యోతిరావు, ఉడుగుల శ్రీకాంత్, వీర్ల మల్లేష్, చిమట వెంకటేష్, సోలం నాగరత్నమ్మ, జబ్బ సావిత్రి, సిరిగిరి మురళి, బాలు, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వీధి వ్యాపారుల నడ్డి విరుస్తున్న ప్రభుత్వం..!

**సూరారం, ఆగస్టు 1,(ప్రజా తీర్పు )**



ఎన్నో ఏళ్లుగా రోడ్డు పక్కన చిన్నపాటి వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న నిరుపేద వీధి వ్యాపారుల జీవనాధారాన్ని ప్రభుత్వం దెబ్బతీస్తోంది. ఎటువంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా, ముందస్తు నోటీసులు ఇవ్వకుండా చిన్న వ్యాపార సముదాయాలను కూల్చివేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ రోజు ఉదయం ూ××జ కాలనీ నుండి రాజీవ్ గాంధీ నగర్ వరకు ఉన్న వీధి వ్యాపార సముదాయాలను సిఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేస్తుండగా, వెంటనే సిఎంసీ డివిజన్ బి ర్ స్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ సంఘటన స్థలానికి చేరుకుని అధికారులను నిలదీశారు. అనంతరం ఈ విషయాన్ని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే శ్రీ కేపీ వివేకానంద దృష్టికి తీసుకెళ్లి, స్థానికంగా బోనాల ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కనీసం రెండు వారాల పాటు కూల్చివేతలను నిలిపివేసి, వీధి వ్యాపారులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే శ్రీ కేపీ వివేకానంద టౌన్ ప్లానింగ్ అధికారులతో మాట్లాడి, తాత్కాలికంగా కూల్చివేతలను నిలిపివేయించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్ , డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్ , రుద్ర అశోక్ , ఇస్మాయిల్ , జై కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## శాతవాహన సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ ట్రైన్ ను నిలుపుదల చేయాలి

### ఎంపీ బలరాం నాయక్ రైల్వే జనరల్ మేనేజర్ కు లేఖ

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి)ఆగస్టు 1**

గార్ల .. శాతవాహన సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైలును స్థానిక మండల కేంద్రం రైల్వే స్టేషన్లో నిలుపుదల చేయాలని ఎంపీ పోరిక్ బలరాం నాయక్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు డిమాండ్ చేశారు. ఏజెన్సీ గార్ల రైల్వే స్టేషన్లో వెంటనే నిలుపుదల చేయాలని, ఫోన్ ద్వారా సైతం మాట్లాడి ఆయన కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి లేఖను శనివారం పంపించారు. సికింద్రాబాద్ నుంచి విజయవాడ వరకు గార్ల రైల్వే స్టేషన్ ఒకే ఒక్క రైల్వే షెడ్యూల్ ప్రాంతంలో ఉన్నందున శాతవాహన సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ రైలు హాల్టింగ్ తో పాటుగా రైల్వే స్టేషన్ ను అమృత్ భారత్ పథకం జాబితాలో చేర్చి గార్ల రైల్వే స్టేషన్ ను ఆధునికరించాలని వారు విజ్ఞప్తి చేశారు. గార్ల రైల్వే స్టేషన్ లో ప్రయాణికులు ఇక్కట్లు పడకుండా మౌలిక సదుపాయాలను కల్పించాలని వారు కోరారు, వ్యాపారస్తులు, అభ్యసించేందుకు విద్యార్థులు నిత్యం పట్టణ కేంద్రాలకు రాకపోకలు నిర్వహిస్తున్నారని, శాతవాహన ఎక్స్ప్రెస్ రైలు నిలుపుదల చేసి సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు గోసు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర రోడ్స్ అండ్ బిల్డింగ్ వర్క్స్ నేషనల్ హైవే ఈఈ కల్లెపు కిరణ్ గౌడ్ ను సన్మానం చేసిన సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం కమిటీ సభ్యులు

**నర్సంపేట టౌన్ ఆగస్టు 1 ప్రజా తీర్పు**

నేషనల్ హై వే ఎక్స్క్యూటివ్ ఇంజనీర్ గా ఇటీవల బాధ్యత లు స్వీకరించిన కల్లెపు కిరణ్ గౌడ్ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం కమిటీ సభ్యులు శనివారం హనుమకొండ లోని తన కార్యాలయంలో శాలువా తో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో విగ్రహం కమిటీ సభ్యులు అనంతుల రమేష్ గౌడ్, మార్క రవి గౌడ్, జూలూరు రంజిత్ కుమార్ గౌడ్, కూనూర్ రంజిత్ గౌడ్, నకిరేకంటి మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## నర్సంపేట డివిజన్లో రైస్ మిల్లుల రహస్యతనిఖీలు చేయడం ఎందుకో?..


- రైస్.మిల్లర్లనుకాపాడడానికా?
- అధికారులు దోచుకొనుడానికా!..
- నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న రైస్ మిల్లర్లు!..
- గోప్యంగా ఉంచాల్సిన అవసరం ఎందుకు?..

**నర్సంపేట రూరల్, ఆగస్టు 01, ప్రజా తీర్పు ప్రతినిధి:**

నర్సంపేట డివిజన్లోని ఆయా మండలాల్లో రైస్ మిల్లులలో రహస్య తనిఖీలు జరుగుతున్నట్లు జోరుగా ప్రచారం సాగుతుంది. ఈ ప్రచారం రైస్ మిల్లర్లను కాపాడానికేనా!.. లేదా అధికారుల జేబులు నింపుకోవడానికా!.. అంటూ విమర్శలను కూడా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు జిల్లా ఉన్నతాధికారులు స్పందించి ఈ రహస్య తనిఖీలపై ప్రజలకు తేట తెల్లం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని నర్సంపేట డివిజన్ ప్రజలు కోరుతున్నారు. కొన్ని రైస్ మిల్లులలో నిబంధనలకు విరుద్ధంగా లైసెన్సులు లేకుండా ఉన్న రెన్యువల్ చేయకుండా పొల్యూషన్ సర్టిఫికెట్ లేకుండా ఉన్న రెన్యువల్ చేయకుండా అధికారులకు మామూలు ముట్ట చెబుతూ ప్రభుత్వ నికి చెల్లించాల్సిన టాక్సీలు చెల్లించకుండా ఇటు ప్రజలకు అటు ప్రభుత్వాని మోసం చేస్తున్నారని ప్రచారం సాగుతుంది. కొన్ని రైస్ మిల్లు రేషన్ బియ్యాన్ని సైతం కొనీ నిల్వలు చేసినట్లు ఆ నిల్వలపై అధికారులకు తెలిసిన యజమానులతో కుమ్మక్కై వారికి సహకరిస్తున్నట్లు అలాంటి అధికారులను గుర్తించి జిల్లా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని నర్సంపేట మరియు చుట్టుపక్కల మండలాల ప్రజలు కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్

**(కుమారస్వామి ప్రజాతీర్పు జగిత్యాల రూరల్ ఆగస్టు) 01**



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జేరిపోతుల నరేష్ తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి ఆకర్షితులై నేడు తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ ప్రజా ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తావ్ పార్టీ బలాత్పుత్ని కృషి చేయాలని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నవజాత శిశువుకు తల్లిపాలే రక్షణ కవచం

### జిల్లా సంక్షేమ అధికారిని జె. స్వర్ణలత లేనినా

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 01**



బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలలు తల్లిపాలు తప్పనిసరిగా ఇవ్వాలని, ఆ తర్వాత మరో సంవత్సరం పాటు తల్లిపాలు ఇవ్వడం తల్లి బిడ్డల ఆరోగ్య సంరక్షణకు రక్షణ కవచం లాంటిదని జిల్లా సంక్షేమ అధికారిని జే స్వర్ణలత లేనినా పేర్కొన్నారు. స్థానిక భద్రాద్రి కొత్తగూడెం బస్టాండ్ లోని తల్లి పాలిచ్చే గదిని లాంఛనంగా ప్రారంభించి బాలింతలకు తల్లిపాల అవశ్యకతపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని మాట్లాడుతూ ప్రసవించిన మొదటి గంటలోపే తల్లిపాలు ఇవ్వడాన్ని ప్రారంభించేలా తల్లులకు సహకారం అందించాలని, తల్లిపాలే నవజాత శిశువును అనేక వ్యాధుల నుండి రక్షిస్తాయని, బిడ్డ పుట్టినప్పటి నుండి ఆరు నెలల నిండే వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించడం, ఈ ఆరు నెలల్లో బిడ్డ ఎదుగుదల మరి అభివృద్ధికి అవసరమైన పోషకాలన్ని తల్లిపాలలోని లభిస్తాయని, ఇలాంటి ఇతర పదార్థాలు తినిపించకుండా, త్రాగించకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నప్పుడు మాత్రమే తల్లి బిడ్డల ఆరోగ్య భద్రత ఉంటుందని పేర్కొన్నారు. మారుతున్న కాలానుగుణంగా బిడ్డ పుట్టిన వెంటనే తేనే, పంచదార లాంటి మూఢనమ్మకాలు నమ్మకుండా ముర్రుపాలె ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం అర్బన్ సిడిపిఓ, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది, మహిళా సాధికారిత జిల్లా బృందం, ఆర్టీసీ డిపో మేనేజర్, ఆర్టీసీ సిబ్బంది, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## రేగాకాంతారావుపైకుట్ర పూరితంగానే కేసులు

- రాజకీయంగా నేరుగా ఎదుర్కోలేకనే చిల్లర రాజకీయాలు: బీఆర్ఎస్
- టేకులపల్లి బిఆర్స్ పార్టీ మండల అధ్యక్షులు బొమ్మర వరప్రసాద్ గౌడ్

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు) ఆగస్టు 01**



టేకులపల్లి :ఒక మహిళను అడ్డుపెట్టుకుని గిరిజన నాయకుడిపై కేసు బనాయించడం తీవ్ర సిగ్గుచేటని, బిఆర్ఎస్ నాయకుడు రేగా కాంతారావు ఎలాంటి తప్పు చేయలేదని టేకులపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బొమ్మర్ల వరప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, కొన్నేళ్లుగా ఆయన వెంట నడుస్తూ, ఆయన చేసిన అభివృద్ధిని కళ్లారా చూసి ప్రేరణ పొందిన తామందరం ప్రజాసేవలో నిలబడ్డామని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో రేగా కాంతారావుకు లభిస్తున్న ప్రజాదరణను, గుర్తింపును ఓర్వలేకే ఈర్ష్యతో ఆయనపై కుట్రపూరితంగా తప్పుడు కేసులు నమోదు చేయించారని మండిపడ్డారు.రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము, ధైర్యం లేకనే అగ్రవర్ణాల నాయకులు ఇటువంటి కుటీల రాజకీయాలకు పాల్పడుతున్నారని, వాటికి త్వరలోనే చరమగీతం పాడుతామని ఆయన హెచ్చరించారు. ప్రచార మాధ్యమాల్లో వస్తున్న అసత్య వార్తలు తాత్కాలికమేనని, తమ నాయకుడు అభివృద్ధి ప్రదాతగా ఇన్ని ఇబ్బందులు, కేసులు ఎదురైనా క్లీన్ చిట్తో నిర్దోషిగా బయటకు వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రత్యర్థులు పొందే సునకానందం కొద్దిరోజులు మాత్రమేనని, న్యాయమే గెలుస్తుందని బొమ్మర్ల వరప్రసాద్ స్పష్టం చేశారు.



## నర్సంపేటలోని ఎస్ఆర్ వొకేషనల్ అండ్ పారామెడికల్ కళాశాలలో ఘనంగా గోరింటాకు (మెహంది) ఉత్సవం

**నర్సంపేట టౌన్ ఆగస్టు 1 ప్రజాతీర్పు**

నర్సంపేట పట్టణంలోని ఎస్ఆర్ వొకేషనల్ అండ్ పారామెడికల్ కళాశాలలో ఈరోజు గోరింటాకు (మెహంది) ఫెస్టివల్ అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది విద్యార్థినులు, అలాగే ఎన్ ఎస్ ఎస్ యూనిట్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ క్రమంలో విద్యార్థినులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని, అందమైన మెహంది డిజైన్లతో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించారు. ఒకరికి ఒకరు గోరింటాకు పెట్టుకుంటూ స్నేహభావాన్ని, ఆనందాన్ని పంచుకున్నారు. కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుని అందరినీ ఆకట్టుకుంది.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కొయ్యడి సనత్ కుమార్ మాట్లాడుతూ, "గోరింటాకు భారతీయ సంస్కృతికి ప్రతీక. ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, ఐక్యత, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయి. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా విద్యార్థులు చురుకుగా పాల్గొనడం వారి సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి ఎంతో దోహదపడుతుంది. మన సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ పారా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ కొయ్యడి శిరీష, డైరెక్టర్ కొయ్యడి సరళ, వైస్ ప్రిన్సిపాల్ అజ్మీరా సూరయ్య, అధ్యాపకులు వరంగంటి సందీప్, వరంగంటి శ్వేతా, శతారసి కుమార్, జి. హరిబూషణ్, బి. వెంకన్న, ఎన్. రమేష్ నాయక్, డి. నాగేష్, ఎస్.కె. నజీమా తదితరులు పాల్గొని విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమం అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి, కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులందరినీ కళాశాల యాజమాన్యం అభినందించింది.



## సామాజిక సమరసతకు సంత్ గురు రవిదాస్ బోధనలు ఆదర్శం

- యువత మహనీయుని ఆశయాలను అనుసరించాలి
- బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు మచ్చ విశ్వాస్

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), ఆగస్టు 1:**

సమానత్వం, సామాజిక న్యాయం, మానవత్వం, భక్తి మార్గాలకు సంత్ గురు రవిదాస్ మహారాజ్ జీవితమే ఆదర్శమని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు మచ్చ విశ్వాస్ పేర్కొన్నారు. సంత్ గురు రవిదాస్ మహారాజ్ 650వ జయంతి సందర్భంగా జిల్లా బీజేపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మచ్చ విశ్వాస్ మాట్లాడుతూ.. కుల, మత, వర్గ వివక్షలకు అతీతంగా ప్రతి మనిషి సమానుడనే సందేశాన్ని సంత్ గురు రవిదాస్ సమాజానికి అందించారని అన్నారు. ప్రేమ, సోదరభావం, సేవాతత్వం, నిజాయితీతో కూడిన జీవన విధానాన్ని తన బోధనల ద్వారా చాటిచెప్పారని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రస్తుత సమాజంలోనూ సంత్ గురు రవిదాస్ బోధనలు సామాజిక సమానత్వం, సామరస్యం, మానవ విలువలను పెంపొందించే మార్గదర్శకాలుగా నిలుస్తున్నాయని తెలిపారు. యువత ఆయన ఆశయాలను అనుసరిస్తూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంత్ గురు రవిదాస్ ఆశయాలకు అనుగుణంగా సమానత్వం, సామాజిక న్యాయం, మానవ గౌరవం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఆయన ఆశయాల ప్రచారం కోసం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలతో పాటు రథయాత్ర నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కారెంగుల నవీన్, మల్లరపు అరుణ్, జనగామ శివ రామకృష్ణ, మాట్లా మహేష్, కాదసి శంకర్, పొట్నూరి నవీన్, కళ్లేపల్లి దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించిన కరీంనగర్ లయన్స్ క్లబ్

**( వకులాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఆగస్టు 01**

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా, తల్లి, శిశు ఆరోగ్యాన్ని ప్రోత్సహించేందుకు, కరీంనగర్ లయన్స్ క్లబ్ వారు స్థానిక ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రిలో పాలిచ్చే తల్లుల కోసంప్రోటీన్ పౌడర్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన 35వ డివిజన్ కార్పొరేటర్ సదావేణి సుజాత శ్రీనివాస్ చేతుల మీదుగా కార్యక్రమం ప్రారంభమైంది.డాక్టర్ విజయ రేకులపల్లి గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి గజవాడ రాధాకృష్ణ (రవి గుప్తా), గజవాడ ప్రభు అధ్యక్షత వహించి, ఉదారంగా ప్రాయోజకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో, పాలిచ్చే తల్లులకు "200 ప్రోటీన్ పౌడర్ బాక్సులను పంపిణీ చేశారు. నవజాత శిశువుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టడం, సమతుల్య పోషణ, సరైన మాతృ సంరక్షణ ప్రాముఖ్యతను వైద్యులు నొక్కి చెప్పారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు గుడ్డ సంచులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ, సమాజ సేవ, ప్రజారోగ్య కార్యక్రమాల పట్ల కరీంనగర్ లయన్స్ క్లబ్ నిరంతర నిబద్ధతను అభినందించారు. ఇంతటి అర్థవంతమైన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ఆసుపత్రి సిబ్బంది, లబ్ధిదారులు క్లబ్కు కృతజ్ఞతలు తెలిపారు. కోల అన్నారెడ్డి చెప్పినట్లుగా, ఈ కార్యక్రమానికి మ్యాడం శివకాంత్ (అధ్యక్షుడు), బట్టు వినోద్ (కార్యదర్శి), మేతుకు కృష్ణ చైతన్య (కోశాధికారి), ముక్క శరత్ కృష్ణ, కంభం ప్రసాద్, ఐత సూరజ్, క్లబ్ సభ్యులు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన నార్వాయిపేట బిఆర్ఎస్ కార్యకర్తలు..

- కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) ఆగస్టు 01**




బెల్లంపల్లి శాసనసభ్యులు, గడ్డం వినోద్ వెంకటస్వామి శనివారం నెన్నెల్ మండలం నార్వాయిపేట గ్రామానికి చెందిన దాదాపు 30 మంది బీఆర్ఎస్ కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే , ప్రజల విశ్వాసంతో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ మాత్రమే కాకుండా కార్యకర్తల పార్టీ కూడా అని అన్నారు. ప్రజా సంక్షేమంతో పాటు పార్టీ కార్యకర్తల సంక్షేమానికి కూడా కాంగ్రెస్ ప్రభుత్వం, పార్టీ నాయకత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. నార్వాయిపేట గ్రామం నుండి మరో 50 మంది వరకు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ఉత్సాహంగా ఉన్నారని తెలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. నార్వాయిపేట గ్రామానికి ప్రత్యేకంగా ఒక రోజు సమయం కేటాయించి తానే స్వయంగా గ్రామానికి వస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు, కార్యకర్తలను కలిసి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై విశ్వాసం ఉంచి పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అభినందనలు తెలియజేస్తూ, ప్రజలకు మరింత చేరువగా ఉంటూ గ్రామాభివృద్ధి, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఆయన స్పందనకు గ్రామస్తులు, కార్యకర్తలు వర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ మండలంలో వార్షిక విద్యా ప్రణాళిక పటిష్టంగా అమలు చేయాలి

ఎంపీడీఓ , ఎంఈఓ

**నర్సంపేట రూరల్, ఖానాపూర్, ఆగస్టు 01, ప్రజా తీర్పు ప్రతినిధి:**

ఖానాపూర్ మండలంలోని అన్ని పాఠశాలల్లో వార్షిక విద్యా ప్రణాళికను పకడ్బందీగా అమలు చేసి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేందుకు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సూచించారు. శనివారం ఖానాపూర్ ఎంపీడీఓ కాన్ఫరెన్స్ హాల్‌లో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాఠశాలల వార్షిక ప్రణాళిక అమలు, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాల పెంపు, పాఠశాలల నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు. ప్రభుత్వం నిర్దేశించిన విద్యా లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి పాఠశాల ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని, వార్షిక ప్రణాళికలో నిర్దేశించిన కార్యక్రమాలు కేవలం రికార్డులకే పరిమితం కాకుండా తరగతి గదిలో స్పష్టమైన ఫలితాలు కనిపించేలా అమలు చేయాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన స్థాయులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.



### పాఠశాలల మౌలిక వసతులపై సమగ్ర సమాచారం సేకరణ

ఈ సమావేశంలో మండలంలోని పాఠశాలలకు అవసరమైన సివిల్ వర్క్స్‌కు సంబంధించిన వివరాలను ప్రధానోపాధ్యాయుల నుంచి ప్రత్యేక ప్రొఫార్మా ద్వారా సేకరించారు. పాఠశాల భూముల ఆక్రమణలు, ప్రహరీ గోడలు మరియు వాటి మరమ్మతులు, బాలబాలికలు/జఖాచీ మరుగుదొడ్లు, తరగతి గదులు, విద్యుత్ దీపాలు, సీలింగ్ ఫ్యాన్లు, కంప్యూటర్లు, ఆటస్థలాలు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ (×ఖీం), మధ్యాహ్న భోజన పథకం కిచెన్ షెడ్లు, తాగునీటి వసతి, మిషన్ భగీరథ కనెక్షన్ తదితర అంశాలపై వివరాలు తీసుకున్నారు. సేకరించిన వివరాల ఆధారంగా పాఠశాలల వారీగా అత్యవసరంగా చేపట్టాల్సిన సివిల్ పనులు, మరమ్మతులు, అవసరమైన మౌలిక వసతులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో ప్రతిపాదనలు రూపొందించనున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు విద్యా ప్రమాణాల పెంపుతో పాటు మౌలిక వసతుల అభివృద్ధి కూడా సమాంతరంగా జరగాలని సమావేశంలో పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల్లోని సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.




## జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు - జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్

- ముందస్తు అనుమతులు లేకుండా ప్రజా బహిరంగ కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిషేధం.
- ఈనెల 31 తారీఖు వరకు నిబంధనలు వర్తిస్తాయి
- నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు
- ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 1**

శాంతి భద్రతల పరిరక్షణ దృశ్య, జిల్లాలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు, అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా, జిల్లాలో ఉన్న ప్రశాంత వాతావరణం భంగం కాకుండా, సవ్యంగా కొనసాగించడానికి ఆగస్ట్ ఒకటి నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ గారు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 30 పోలీస్ ఆక్ట్ అమల్లో ఉన్నందున జిల్లాలో డిఎస్పి లేదా ఆ పై స్థాయి అధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ప్రజా సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమి గుడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించరాదని మరియు సన్నాహాలు చేయరాదని తెలిపారు. నిషేధిత ఆయుధాలు, కత్తులు, కర్రలు, దుడ్డు కర్రలు, తుపాకులు, పేలుడు పదార్థాలు, దురుద్దేశంతో నేరాలను ఉసిగొలిపేటువంటి ఆయుధాలు కలిగి ఉండరాదని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది దారి తీసే ప్రజా సమావేశాలు, జన సమూహం లాంటివి పూర్తిగా నిషేధించబడ్డాయని తెలిపారు. అధిక శబ్దం వచ్చే స్పీకర్లు, డీజేలు వంటివి వాటికి అనుమతులు లేవని తెలిపారు. ప్రచార రథాలు, మైకులు, తదితర అధిక శబ్దం పరికరాలు నిషేధించబడ్డాయని సూచించారు. చట్ట ప్రకారం జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలకు తప్పవు అని సూచించారు. నిబంధనలను తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తుగా దరఖాస్తు చేసుకొని అనుమతులను పొందాలని సూచించారు.



## ఆర్టిఐ నిబంధనలకు పాతర

ఎంపీడీవో మెమో ఇచ్చిన బెదరని పంచాయతీ కార్యదర్శి

**నర్సంపేట రూరల్, ఆగస్టు 01, ప్రజా తీర్పు ప్రతినిధి:**

భానోజీపేట గ్రామం నర్సంపేట మండలం సమాచార హక్కు చట్టం (ॠ×) 2005 అమలులో స్థానిక అధికారుల అలసత్వం పరాకాష్టకు చేరింది. దరఖాస్తు చేసుకుని 94 రోజులు గడుస్తున్నా, ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా గ్రామ పంచాయతీ కార్యదర్శి మరియు స్పెషల్ ఆఫీసర్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తుండడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**సంఘటన వివరాలు**

గ్రామ పంచాయతీకి సంబంధించిన సమాచారం కోసం భూషణ ప్రవీణ్ 30/04/2026 న ॠ× చట్టం కింద బాధితులు దరఖాస్తు చేసుకున్నారు. చట్ట ప్రకారం 30 రోజుల్లోగా ఉచితంగా సమాచారం అందించాల్సి ఉండగా, 94 రోజులు గడుస్తున్నా కార్యదర్శి ఎటువంటి స్పందన తీసుకోలేదు. ఈ విషయమై ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లగా, ఆయన సంబంధిత పంచాయతీ కార్యదర్శికి వివరణ కోరుతూ మెమో జారీ చేశారు. అయితే ఉన్నతాధికారి ఇచ్చిన మెమోను సైతం కార్యదర్శి ఖాతరు చేయకుండా సమాచారం ఇవ్వకుండా ల్యాప్స్ చేస్తున్నారని దరఖాస్తుదారు ఆవేదన వ్యక్తం చేశారు.

**చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు ఏవి?**

సమాచార హక్కు చట్టాన్ని బహిరంగంగా ఉల్లంఘిస్తూ, ఉన్నతాధికారుల ఆదేశాలను కూడా లెక్కచేయని పంచాయతీ కార్యదర్శిపై జిల్లా అధికారులు వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని దరఖాస్తుదారు మరియు గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. వెంటనే తనకు కావాల్సిన సమాచారాన్ని ఇప్పించాలని, లేనిచో సమాచార కమిషన్ (ॠ× జశీఎఎఱంంఱశీఅ) కు ఫిర్యాదు చేయడంతో పాటు ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేస్తామని హెచ్చరించారు.

# ఉత్తర తెలంగాణ రైతులకు గరిష్టంగా సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- గోదావరి జలాల వినియోగంపై సమగ్ర అధ్యయనం చేస్తున్నాం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ఎల్లంపల్లి రిజర్వాయర్‌ను పరిశీలించిన మంత్రుల బృందం

**(దుర్గం నగేష్, ప్రజా తీర్పు పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్), ఆగస్టు 1:**



ఉత్తర తెలంగాణ రైతులకు గరిష్టంగా సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గోదావరి జలాల వినియోగంపై సమగ్ర అధ్యయనం చేపడుతూ నీటి లభ్యత, ప్రవాహ పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తున్నామని చెప్పారు. శనివారం అంతర్గాం మండలంలోని ఎల్లంపల్లి రిజర్వాయర్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీరాంసాగర్, కడెం, ఎల్లంపల్లి వంటి ప్రధాన ప్రాజెక్టులు కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో నిర్మితమై దశాబ్దాలుగా రైతులకు సాగునీరు అందిస్తున్నాయని తెలిపారు. ఎల్లంపల్లి రిజర్వాయర్‌ను 2004లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయవద్దని జాతీయ ఆనకట్టల భద్రతా సంస్థ (ఎన్‌డీఎస్ఏ) లిఖితపూర్వకంగా సూచించిందని వెల్లడించారు. కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), ఎన్‌డీఎస్ఏ నిపుణులు సూచించిన విధంగా బ్యారేజీల పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గత రెండు నెలలుగా ప్రతిపక్షాలు అసత్య ప్రచారం చేస్తున్నాయని, వాస్తవాల ఆధారంగానే ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం నీటిపారుదల రంగంపై భారీగా ఖర్చు చేసినప్పటికీ పలు ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో పూర్తి చేయలేదని విమర్శించారు. కాళేశ్వరం మూడు బ్యారేజీల నుంచి నీటిని ఎత్తిపోయకపోయినా, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల ద్వారానే సాగునీరు అందించి రాష్ట్రంలో 340 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి సాధించామని, రైతులకు రూ.80 వేల కోట్లకు పైగా చెల్లింపులు చేసినట్లు తెలిపారు.

### ప్రాజెక్టుల జలస్థితిపై సమీక్ష

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, శ్రీరాంసాగర్, కడెం, ఎల్లంపల్లి ప్రాజెక్టుల ప్రస్తుత జలస్థితిని పరిశీలించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. కాళేశ్వరం బ్యారేజీల్లో నీటి నిల్వలకు ఎన్‌డీఎస్ఏ అనుమతి ఇవ్వలేదని, దీనిపై రాజకీయాలు చేయడం సమంజసం కాదన్నారు. ఎల్లంపల్లి--మిడ్ మానేరు నీటి తరలింపు ప్రణాళిక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాణహిత--చేవెళ్ల ప్రాజెక్టులో భాగమేనని వివరించారు.

### నాసిరక నిర్మాణంతోనే బ్యారేజీలు దెబ్బతిన్నాయి

కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టులోని మూడు బ్యారేజీలు నాసిరక నిర్మాణం కారణంగానే దెబ్బతిన్నాయని ఆరోపించారు. భారీ ఎత్తిపోతలతో విద్యుత్ వ్యయం పెరిగే విధంగా ప్రాజెక్టు రూపకల్పన జరిగిందని, తుగ్లక్ నిర్ణయాల వల్ల నీటిపారుదల రంగంలో లక్షల కోట్ల రూపాయలు వృథా అయ్యాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్ కుమార్, గడ్డం వినోద్ కుమార్, వెడ్మ బొజ్జు, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, రామగుండం మేయర్ మహంకాళి స్వామి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## ఆగస్టు 10న నర్సంపేట ఆర్డిఓ ఆఫీసు ముందు జరుగు జైల్ బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయండి.

- తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోరబోయిన కుమార స్వామి

**నర్సంపేట టౌన్ ఆగస్టు 1 ప్రజా తీర్పు**

బీజేపీ నాయకత్వం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 10నర్సంపేట లో జరుగు జైలు బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఈ రోజు నర్సంపేట లోని ప్రజాసంఘాల కార్యాలయంలో గద్దమీది బాలకృష్ణ అధ్యక్షతన మూడు సంఘాల ఉమ్మడి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రైతు సంఘంవరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కోరబోయిన కుమార స్వామి మాట్లాడుతూ బీజేపీ నాయకత్వం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ప్రజలపై భారాలు మోపుతూ అదానీ అంబానీలకు ఊడిగం చేస్తున్నారని, దేశానికి అన్నం పెట్టే రైతాంగానికి పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధరలు కల్పించక పోవవడమే కాకుండా రైతాంగానికి ఇచ్చే ఎరువులపై సబ్సిడీ ని ఎత్తివేసి భారాలు మోపుతున్నదని అన్నారు. రైతు వ్యతిరేక నల్లచట్టలకు వ్యతిరేకంగా చేసిన ఆందోళనకు తలొగ్గి నల్లచట్టలను రద్దు చేసే సందర్భంలో పార్లమెంట్ లో పంటలకు మద్దతు ధరల చట్టాన్ని తీసుకు వస్తామని వ్రాతపూర్వక హామీ ఇచ్చిన మోడీ ప్రభుత్వం హామీ ఇచ్చి 5సంవత్సరాలు కావస్తున్నప్పటికీ అమలుకునోచుకోలేదు అని, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికుల హక్కులను హరించేవిధంగా పరిశ్రమాదిపతులకు, కార్పొరేటు శక్తులకు అనుకూలంగా 4లేబర్ కోడ్లును తీసుకు వచ్చాడని, 2004సంవత్సరంలో కమ్యూనిస్టుల పోరాటాలతో మన్మోహన్ సింగ్ నాయకత్వం లోని యూపీఏ 1ప్రభుత్వం తీసుకు వచ్చిన మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి వ్యవసాయ కూలీల ఉపాధిని హరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వాలపై భారాలు మోపుతూ వి బి జి. ఆర్ ఏ ఎం జి. పథకాన్ని తీసుకు వచ్చి కూలీలకు ఉపాధి లేకుండా మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నాదని ఈ రైతు, కార్మిక, వ్యవసాయ కూలీల, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమ స్పూర్తి తో ఆగస్టు 10న నర్సంపేట ఆర్డీవో ఆఫీసు ముందు జరుగు జైలు బరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు . ఈ సమావేశంలో నర్సంపేట మండల నాయకులు కత్తి పెద్ద కట్టయ్య, పెండ్యాల సారయ్య, భూషిక మొగిలి,ఎ. మలహాల్ రావు జింకల చంద్ర మొగిలి, పతకాల బాబు, కమతం వెంకటేశ్వర్లు , విజయ, స్వప్న ,అశోక్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 1**

సూర్యాపేట జిల్లా చిలుకూరు మండల కేంద్రంలో కోదాడ జడ్చర్ల నేషనల్ హైవే పై చిలుకూరు మండలం సీతారామపురం స్టేజి సమీపంలో ద్విచక్ర వాహనం బోలేరో ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలై పరిస్థితి అత్యంత విషమంగా ఉంది.మృతుడు మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన భూక్య నరసింహ (19)ఫోటో గ్రాఫర్ గా పనిచేస్తున్నారు. సీరియస్ గా ఉన్న మరో వ్యక్తి భోజ్య తండా కు చెందిన గుగులోతు గోపి రాములు అలియాస్ కొండ గా గుర్తించారు . స్థానికులు 108 ద్వారా హుజూర్ నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించగా పరిశీలించిన డాక్టర్ భూక్య నరసింహ మృతి చెందాడని నిర్ధారించారు . గుగులోతు గోపి రాములు ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమం గా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు.



## మండల ఫీల్డ్ అసిస్టెంట్లు సమ్మెలో కానీ ధర్నాలో కానీ పాల్గొనడం లేదు

అధ్యక్షులు బి హనుమంతు...ఎంపీడీవోకు వినతి

**(పగడాల రామారావు ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి)అగస్ట్ 1**

గార్ల.. మండలం ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ వి బి జి రామ్ జి పథకంలో పనిచేస్తున్నాము, గార్ల మండలంలో 20 గ్రామపంచాయతీలో ప్రస్తుతము క్షేత్రస్థాయిలో 13 మంది విధులు నిర్వహిస్తున్న సమ్మెలో పాల్గొనడం లేదని ఆ సంఘం మండల అధ్యక్షులు హనుమంతు తెలిపారు, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టంలో భాగంగా వి బి జి రామ్ జి పథకంలో భాగంగా 31 జులై 2026 తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్రస్థాయి పిలుపుమేరకు అన్ని జిల్లాల్లో ఏపీఓ, ఈసీ, టిఏ, సి ఓ, వీరు మాత్రమే 31 జులై 2026 పెన్ డౌన్ కార్యక్రమంలో ఉన్నారు, కానీ గార్ల మండల ఫీల్డ్ అసిస్టెంట్స్, రాష్ట్రవ్యాప్తంగా ఫీల్డ్ అసిస్టెంట్స్ యూనియన్ మాత్రం సమ్మెలో ధర్నాతో గాని మాకు ఎటువంటి సంబంధం లేదు అన్ని జిల్లాల ఫీల్డ్ అసిస్టెంట్స్ డ్యూటీలో ( విధి నిర్వహణలో) కొనసాగుతున్నాము. తదుపరి సమ్మెలో పాల్గొనడం లేదని ఎంపీడీవో మంగమ్మకు వినతి పత్రం అందజేశారు. గార్ల మండలం ఫీల్డ్ అసిస్టెంట్ అధ్యక్షులు.. భూక్య హనుమంతు ఉపాధ్యక్షురాలు... మేకల లక్ష్మి మాధురి, ఆ సంఘ సభ్యులు. ఆంగోత్ శంకర్ రాంబాబు, రామల్, సుధాకర్ యేసు, భూక్య హరికిషన్లాల్, మల్లికార్జున్, మత్రు,, వీరు, కిషన్. తదితరులు పాల్గొన్నారు.



## రూ; కోటి డెబ్బై లక్షలతో జోగాపూర్ టీ రోడ్డు నుండి మైలారశీ వరకు బీటీ రోడ్డు

- నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

**(దండే భూమన్న ప్రజా తీర్పు మంచిర్యాల జిల్లా ప్రతినిధి) ఆగస్టు 1**

నెన్నెల మండలం లోని జోగాపూర్ టీ రోడ్డు నుంచి మైలారం మత్తడి వాగు బ్రిడ్జి వరకు రూ.1.70 కోట్ల నిధులతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ... "అసెంబ్లీ ఎన్నికల సమయంలో మైలారం, గోల్లపల్లి గ్రామాల ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేర్చడమే నా లక్ష్యం. రూ.1.70 కోట్ల నిధులతో జోగాపూర్ టీ రోడ్డు నుంచి మైలారం మత్తడి వాగు బ్రిడ్జి వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించాం. ఈ రహదారి పూర్తయితే మైలారం, గోల్లపల్లి గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయి. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వారి నాయకత్వంలో బెల్లంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి, అభివృద్ధి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తాం" అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా మైలారం, గోల్లపల్లి గ్రామాల ప్రజలు తమకు ఇచ్చిన హామీని నెరవేర్చి బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి వారికి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవు.. న్యాయ విజ్ఞాన సదస్సులో అవగాహన

**మంథని, ఆగస్టు-01 (ప్రజాతీర్పు)**

మంథనిలోని జేఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో ర్యాగింగ్‌పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాది మాట్లాడుతూ, యూజిసి మార్గదర్శకాల ప్రకారం విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌ను అరికట్టేందుకు కఠిన చట్టాలు అమల్లో ఉన్నాయని తెలిపారు. కళాశాల ప్రాంగణంలో గానీ, బయట గానీ తోటి విద్యార్థులను ర్యాగింగ్‌కు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ర్యాగింగ్ అమానవీయమైన, అనైతిక చర్య అని, భారతీయ సంస్కృతిలో దీనికి స్థానం లేదని పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కె. రఘోతం రెడ్డి మాట్లాడుతూ, ర్యాగింగ్ పాశ్చాత్య సంస్కృతి ప్రభావమని, ప్రతి విద్యార్థి చట్టబద్ధమైన పౌరుడిగా ఇతరుల హక్కులను గౌరవించాలని సూచించారు. అలాగే మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర సుధారాణి, ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి అనురాధ, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ కటకం శ్రీనివాస్, న్యాయవాదులు శశిభూషణ్ కాచె, నూనేటి ఆంజనేయులు, సీఐ బుద్దే స్వామి, ఎస్ఐ టి. శ్రీనివాస్, హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సువర్ణ ప్రణీత్, జేఎన్‌టియు ఫిజికల్ డైరెక్టర్ పింగిలి కృష్ణారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




## బైక్ చోరీ నిందితుడు అరెస్ట్

- విచారణ కొనసాగుతుందని వెల్లడించిన అక్కన్నపేట ఎస్సై ప్రశాంత్

**హుస్నాబాద్ ఆగస్టు01 రవీందర్ ప్రజా తీర్పు**

పలు కేసుల్లో దొంగతనాలకు పాల్పడిన కట్కూర్ గ్రామానికి చెందిన గొల్లెన సురేష్ అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు అక్కన్నపేట ఎస్సై ప్రశాంత్ తెలిపారు. ఇతడు జల్సాలకు అలవాటుపడి, చుట్టుపక్కల గ్రామాలు మరియు మండలాల్లో చిన్నచిన్న దొంగతనాలు, బైక్ దొంగతనాలకు పాల్పడ్డాడని వెల్లడించారు. అనంతరం నిందితుడిని న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా, న్యాయస్థానం అతనికి జ్యుడీషియల్ రిమాండ్ విధించినట్లు తెలిపారు. ప్రాథమిక విచారణలో భాగంగా, ఇతనిపై తరిగొప్పుల పోలీస్ స్టేషన్ పరిధిలో బైక్ దొంగతనానికి సంబంధించిన కేసు నమోదై ఉండగా, ఆ కేసులో కూడా గతంలో రిమాండ్ అయినట్లు వెల్లడైంది. ప్రస్తుతం ఇతనికి సంబంధించిన ఇతర కేసులపై విచారణ కొనసాగుతోందని ఎస్సై తెలిపారు.

## గంజాయి కేసును ఛేదించిన పోలీసులు

**హుస్నాబాద్ ఆగస్టు 01 రవీందర్ ప్రజా తీర్పు**

చిగురుమామిడి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందుర్తి గ్రామంలో నమోదైన అక్రమంగా నిల్వ చేసిన గంజాయి కేసును పోలీసులు అత్యంత చాకచక్యంగా ఛేదించారు. ఈ కేసుకు సంబంధించి ప్రధాన నిందితులను అరెస్ట్ చేసి శనివారం కోర్టులో హాజరుపరిచినట్లు సీఐ బొల్లం రమేష్,ఎస్సై జగదీశ్వర్ లు వెల్లడించారు. ఇందుర్తి సమీపంలో గంజాయి సరఫరా జరుగుతున్నట్లు వచ్చిన పక్కా సమాచారంతో చిగురుమామిడి పోలీసులు సమగ్ర విచారణ చేపట్టారు. ఈ విచారణలో భాగంగా నిందితులు తోడేటి శ్రీనివాస్ (గ్రామం: కొండాపూర్),మల్లం సదానందం (గ్రామం: పోతారం) కదలికలపై నిఘా ఉంచి వారిని అదుపులోకి తీసుకున్నామని అన్నారు. ఈ సందర్భంగా సీఐ మరియు ఎస్సై మాట్లాడుతూ మండల పరిధిలో అక్రమంగా గంజాయి, ఇతర మాదకద్రవ్యాలను విక్రయించినా లేదా రవాణా చేసినా చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గంజాయి నిర్మూలనకు ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని, ఎక్కడైనా అనుమానాస్పద లావాదేవీలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ కోరారు.

# జిల్లాలో ముగిసిన 12వ విడత ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం

- 127 మంది బాలల గుర్తింపు.
- 90 కేసులు నమోదు
- బాలల రక్షణకోసం నిరంతర తనిఖీలు నిర్వహిస్తాం.
- బాలలను వెట్టిచాకిరికి గురిచేస్తే చర్యలు తప్పవు.
- బాలల వికాసానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- కె.నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 1**



వెట్టిచాకిరి కి, నిరాదరణకు గురైన బాలబాలికలకు, తప్పిపోయి వచ్చిన బాలలను గుర్తించి సంరక్షించడం లో బాగంగా ప్రతి సంవత్సరం జనవరి నెలలో ఆపరేషన్ స్మైల్, జూలై నెలలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అని ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు అన్నారు, జిల్లాలో జూలై నెలలో నెలరోజుల పాటు జిల్లా పోలీసు, జిల్లా యంత్రాంగం, జిల్లా సంక్షేమం, బాలల రక్షణ, లేబర్, రెవెన్యూ, హెల్త్ మొదలగు డిపార్ట్మెంట్ ల అధికారుల సమన్వయంతో నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంను పగడ్బందిగా నిర్వహించామని తెలిపినారు. ఆపరేషన్ ముస్కాన్ పూర్తయిన సందర్భంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయం నందు సంబంధిత బృందాలతో సమావేశం నిర్వహించి ముస్కాన్ కార్యక్రమంలో బాగా పని చేసి ఎక్కువ పిల్లలను సంరక్షించడంలో కృషి చేసిన సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా నిరాదరణకు, వెట్టిచాకిరీ గురవుతున్న 127 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రులకు, సమరక్షులకు క్షేమంగా అప్పగించడం జరిగినదని అన్నారు. వీరిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు 56 మంది బాలలు ఉండగా వీరిలో 52 మంది బాలురు, 4 గురు బాలికలు ఉన్నారు, అలాగే ఇతర రాష్ట్రాలకు చెందిన వారు 71 మంది బాలలు ఉండగా వీరిలో 65 మంది బాలురు, 6 గురు బాలికలు ఉన్నారు అని ఎస్పీ గారు తెలిపినారు. అధికారుల పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా రెస్క్యూ టీమ్స్ వివిధ ప్రదేశాల్లో వీరందరినీ గుర్తించి వీరికి రక్షణ కల్పించడం జరిగినది అన్నారు. ఆపరేషన్ స్మైల్, ముస్కాన్ ఉద్దేశ్యాన్ని, లక్ష్యాన్ని చేరేలా సిబ్బంది అందరూ బాగా పని చేశారు, బాలకార్మిక వ్యవస్థ సమూలంగా నిర్మూలించి బాలల వికాసానికి ప్రతిఒక్కరూ తోడ్పడాలని అన్నారు. భాలల రక్షణలో పోలీసు తనిఖీలు నిరంతరంగా నిర్వహిస్తామని అన్నారు. బాలల వికాసానికి, బంగారు భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి అని కోరినారు. వెట్టిచాకిరి గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటాం అని హెచ్చరించారు. రెస్క్యూ ఆపరేషన్స్ ద్వారా 127 మంది పిల్లలను గుర్తించడంలో బాగా పని చేసిన పోలీసు సిబ్బంది, జిల్లా బాల రక్షణ అధికారులను, వివిధ శాఖల సిబ్బంది అందరినీ అభినందిస్తున్నాను అని ఎస్పి గారు తెలిపినారు. చదువులతో మంచి భవిష్యత్తు ఉన్నది అనే విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించాలి, ప్రభుత్వాలు ఉచిత వసతి తో కూడిన విద్యను అందిస్తున్నాయి, పిల్లలను ఉన్నత చదువులు చదివించి వారికి బంగారు భవిష్యత్తును అందించాలి అని తల్లిదండ్రులకు ఎస్పి గారు విజ్ఞప్తి చేశారు. అలవాటుగా ఇలాంటి నేరాలకు పాల్పడితే అలాంటివారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ సమావేశం నందు అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి ప్రేమ్ రాజ్, డిసిఆర్బి డిఎస్పి రవి,, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మగ్దుం అలీ, మహిళా ఎస్ఐ లు మౌనిక, నీలిమ, చైల్డ్ సంరక్షణ అధికారులు శ్రీలక్ష్మి, ఉమామహేశ్వరి, నాగులమీరా, నాగరాజు, వంశీ, విద్యాసాగర్, ముస్కాన్ బృందం ఎస్ఐ మల్లేశం, రహీముద్దిన్, ఏఎస్ఐ వెంకన్న, ఏఎస్ఐ సైదాబి లేబర్ శాఖ సిబ్బంది సందీప్, ముస్కాన్ టీమ్స్ సిబ్బంది ఉన్నారు.




## వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ముందస్తు దోస్తుల దినోత్సవ వేడుకలు

**కోరుట్ల, ఆగస్టు 1 (ప్రజాతీర్పు)**

కోరుట్ల పట్టణ వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో శనివారం వాసవి కళ్యాణ భవన్‌లో ముందస్తు దోస్తుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు వేలుగూరి భాగ్య, కార్యదర్శి చిట్టిమల్లి గౌతమి, ఉపాధ్యక్షురాలు ముక్క మౌనిక, కోశాధికారి ఏనుగూరి మాధవి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తిరుమల వసంత గంగాధర్‌ను క్లబ్ సభ్యులు శాలువాతో సత్కరించి ముందస్తు దోస్తుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్నేహబంధం, పరస్పర ఆత్మీయతను చాటేలా మహిళలు వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పడిగేల శ్రీనివాస్ పాల్గొన్నారు. నాయకులు బట్టు హరికృష్ణ, రవీందర్, చిట్టిమిల్లి రంజిత్ గుప్తా తదితరులు హాజరయ్యారు. వాసవి వనిత క్లబ్ మహిళలు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రికార్డుస్థాయికి యూపీఐ లావాదేవీలు

యూపీఐ లావాదేవీలు రికార్డు స్థాయిలో నమోదవుతున్నాయి. ఇదే క్రమంలో జూలై నెలలోనూ రూ.29.9 లక్షల కోట్ల స్థాయిలో లావాదేవీలు జరిగినట్టు నేషనల్ పేమెంట్స్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎన్‌పీసీఐ) తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ఈ ఏడాది మే నెలలోనూ రూ.29.9 లక్షల కోట్ల స్థాయిలోనే జరిగాయి. ఎన్‌పీసీఐ నివేదిక ప్రకార ం జూలై నెలలో యూపీఐ లావాదేవీల పరిమాణం 2,366 కోట్ల లావాదేవీలు జరుగగా, ఇది మే నెలలో జరిగిన 2320 కోట్ల లావాదేవీల కంటే అధికం. ఏడాది క్రితం రూ. 25.08 లక్షల కోట్లుగా జరిగిన లావాదేవీలు..ఈసారి జూలై నెలలో రూ.29.88 లక్షల కోట్లకు పెరిగాయ ని తెలిపింది. వార్షిక వృద్ధి రేటు 19 శాతంగా ఉన్నది. కరెన్సీ వాడకాన్ని తగ్గించి డిజిటల్ లావాదేవీలను ప్రో త్సహించడానికి కేంద్ర ప్ర భుత్వం తీసుకుంటున్న చర్యలు స త్ఫలితాలను ఇస్తున్నాయని, ప్రతి నెలలో రి కార్డు స్థాయిలో జరుగుతున్నాయని ఇండస్ట్రీ వర్గాలు వెల్లడించాయి.




## 2 లక్షల కోట్లు దాటిన జీఎస్టీ వసూళ్లు జూలై నెలలో 15% వృద్ధి

### ఏడాది గరిష్ఠానికి పన్ను వసూళ్లు

జీఎస్టీ వసూళ్లు రికార్డు స్థాయిలో దూసుకుపోతున్నాయి. గడిచిన నెలకుగాను రూ.2.11 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైనట్టు కేంద్ర ప్రభుత్వం తాజాగా వెల్లడించింది. కిందటేడాది ఇదే నెలలో వసూలైన రూ.1.83 లక్షల కోట్లతో పోలిస్తే 15.4 శాతం అధికంగా. అలాగే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.2 లక్షల కోట్లకు పైగా వసూలు కావడం ఇది రెండోసారి కావడం విశేషం. జూన్ నెలకుగాను రూ.1.95 లక్షల కోట్లు వసూలయ్యాయి. అమ్మకాలు, దిగుమతుల ద్వారా సమకూరే ఆదాయం, దేశీయ వినియోగం నిలకడగా ఉండటం వల్లనే జీఎస్టీ వసూళ్లలో రెండంకెల వృద్ధి నమోదైందని పేర్కొంది. జూలై నెలలో వసూలైన జీఎస్టీలో దేశీయంగా రూ.1.44 లక్షల కోట్లు వసూలవగా, దిగుమతి చేసుకునే వస్తువులపై విధించే పన్నుతో రూ.66,511 కోట్ల నిధులు సమకూరాయి.

**తెలంగాణలో రూ. 5,819 కోట్లు**

తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా జీఎస్టీ వసూలయ్యాయి. జూలై నెలకుగాను రూ.5,819 కోట్ల మేర జీఎస్టీ వసూలైనట్టు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తాజాగా వెల్లడించింది. అంతక్రితం ఏడాది ఇదే నెలలో వసూలైనదాంతో పోలిస్తే 19 శాతం వృద్ధిని సాధించింది. అలాగే రాష్ట్ర చరిత్రలో ఒకే నెలలో ఇంతటి స్థాయిలో వసూలవడం కూడా ఇదే తొలిసారి. హర్యాన తర్వాత అత్యధికంగా వసూలైనది ఇక్కడే. దీంతోపాటు మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్‌లలో రెండంకెల వృద్ధి నమోదైంది స్థూల సెంట్రల్ జీఎస్టీ వసూళ్లు రూ.39,835 కోట్లుగా నమోదయ్యాయి. అలాగే స్టేట్ జీఎస్టీ వసూళ్లు కూడా రూ.47,881 కోట్లకు చేరుకోగా, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ వసూళ్లు రూ.1.23 లక్షల కోట్లుగా ఉన్నాయి. రూ.29,968 కోట్ల రిఫండ్ రూపంలో చెల్లింపులు జరిపింది. కిందటేడాదితో పోలిస్తే ఇది 13.1 శాతం అధికం. రిఫండ్ చెల్లింపులు జరిపిన తర్వాత జీఎస్టీ వసూళ్లు రూ.1.81 లక్షల కోట్లుగా ఉన్నాయి.

# బట్టకాల్చి మీదవేస్తే ఊరుకునే ప్రసక్తే లేదు

- అవినీతికి తావులేకుండా ప్రజలకు సేవలందిస్తున్నాం
- యూఐడీఎఫ్ నిధుల టెండర్లతో మాకు సంబంధంలేదు
- కేంద్ర మంత్రి బండి సంజయ్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఆగస్టు 01**



"గత పదేళ్ల పాలనలో అవినీతి, అక్రమాలు, అరాచకాలతో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ను భ్రష్టు పట్టించిన నాయకులే మనకు అవినీతి మరకలు అంటించాలని చూస్తున్నారు. మనకు సంబంధం లేని విషయంలోనూ బట్ట కాల్చి మీదేస్తున్నారు. తప్పు చేయనప్పుడు భయపడాల్సిన పనిలేదు. అట్లాంటి వాళ్లను ఉపేక్షించాల్సిన అవసరమే లేదు. వెంటనే లీగల్ నోటీసులు పంపండి. క్షమాపణ చెప్పకపోతే న్యాయపరమైన చర్యలు తీసుకోండి" అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంగనర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావులను ఆదేశించారు. యూఐడీఎఫ్ నిధులకు సంబంధించిన టెండర్ల వ్యవహారంలో తమకు ఏ మాత్రం సంబంధం లేదని, పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని చెప్పారు. అయినప్పటికీ కొందరు బీఆర్ఎస్ నేతలు కావాలనే తమపై అవినీతి బురద చల్లాలని చూస్తున్నారని చెప్పారు. అట్లాంటి వారిపై కఠినంగా వ్యవహరించాలని కోరారు. ఈరోజు కరీంనగర్ పర్యటనలో భాగంగా కేంద్ర హోంశాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావులతో యూఐడీఎఫ్ నిధుల అంశం, టెండర్ల వ్యవహారంపై చర్చించారు. ఈ విషయంలో తమకు సంబంధం లేనప్పటికీ పదేపదే బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తూ కావాలని బీజేపీ ప్రతిష్టను దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నారని కొలగాని, సునీల్ రావు బండిసంజయ్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి స్పందిస్తూ "యూఐడీఎఫ్ " నిధుల టెండర్ల వ్యవహారం మనకు ఏమాత్రం సంబంధం లేదు. ఇది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిది. ఆ టెండర్లో మనకు సంబంధమేంటి? కావాలనే బట్టకాల్చి మీదేయాలనుకుంటున్నారు. గతంలో మున్సిపల్ కార్పొరేషన్ ను ఏలిన వాళ్లు పూర్తిగా అవినీతిలో కూరుకుపోయి, ప్రతి పనికీ లంచాలకు అలవాటుపడ్డారు. ఇతరుల మీద కూడా అట్లాంటి బురద చల్లాలనుకుంటున్నారు. వాళ్లను ఉపేక్షించొద్దు. వెంటనే లీగల్ నోటీసులివ్వండి. క్షమాపణ చెప్పకపోతే న్యాయపరమైన చర్యలకు సిద్ధం కండి"అని సూచించారు. బీఆర్ఎస్ అవినీతి, అరాచక పాలనతో విసిగిపోయిన కరీంనగర్ కార్పొరేషన్ ప్రజలు బీజేపీని గెలిపించారని కేంద్ర మంత్రి చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అవినీతికి తావులేని విధంగా ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తుంటే ఓర్వలేకపోతున్నారని తెలిపారు."తప్పు చేయనప్పుడు ఎవరికీ భయపడకూదన్నదే మా విధానం. అదే సమయంలో నోటికి వచ్చినట్లు వాగుతూ అబద్దాలను ప్రచారం చేస్తూ ఏ తప్పు చేయకపోయినా మాపై అవినీతి బురద చల్లేవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. అట్లాంటి వారిపై చట్ట, న్యాయపరమైన చర్యలకూ వెనుకాడబోం. యూఐడీఎఫ్ నిధులకు సంబంధించి నిర్వహించిన టెండర్లతో మాకు సంబంధమే లేదు. ఇందులో ఏనాడూ ఇన్ వాల్వ్ కాలేదు. అయినా మాపై అవినీతి ఆరోపణలు చేస్తూ మా వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తున్నారు. తక్షణమే వారికి లీగల్ నోటీసులివ్వండి. క్షమాపణ చెప్పకపోతే న్యాయమైన చర్యలకు సిద్ధం కండి."అని మేయర్, డిప్యూటీ మేయర్ లకు స్పష్టం చేశారు.

# భారత బాక్సర్ల పసిడి పంట

**భారత బాక్సర్ల పసిడి పంట బాక్సింగ్ రింగ్‌లో పంచ్ వీరుల విశ్వరూపంతో కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్ స్వర్ణోత్సవం చేసుకుంది. ఇది వరకు ఒక ఎడిషన్‌లో మూడు స్వర్ణాలు మాత్రమే బాక్సింగ్‌లో దేశానికి అత్యుత్తమ ప్రదర్శన అయితే ఈసారి ఏకంగా 7 పసిడి పతకాలతో సరికొత్త చరిత్ర సృష్టించింది. గ్లాస్గోకు వచ్చిన 14 మంది మన బాక్సర్లలో పది మంది పతకాలు కొల్లగొట్టగా, అందులో ఏడు బంగారు పతకాలు, 3 రజతాలు ఉండటం విశేషం**

- కామన్వెల్త్ గేమ్స్‌లో 7 స్వర్ణాలు, 3 రజతాలు సొంతం
- బల్లెం వీరుడు నీరజ్ చోప్రాకు సిల్వర్
- పారా అథ్లెట్ సోమన్ రాణాకు గోల్డ్




బాక్సింగ్ రింగ్‌లో పంచ్ వీరుల విశ్వరూపంతో కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్ స్వర్ణోత్సవం చేసుకుంది. ఇది వరకు ఒక ఎడిషన్‌లో మూడు స్వర్ణాలు మాత్రమే బాక్సింగ్‌లో దేశానికి అత్యుత్తమ ప్రదర్శన అయితే ఈసారి ఏకంగా 7 పసిడి పతకాలతో సరికొత్త చరిత్ర సృష్టించింది. గ్లాస్గోకు వచ్చిన 14 మంది మన బాక్సర్లలో పది మంది పతకాలు కొల్లగొట్టగా, అందులో ఏడు బంగారు పతకాలు, 3 రజతాలు ఉండటం విశేషం. పారా అథ్లెట్ సోమన్ రాణా కూడా పసిడి పతకం అందుకోవడంతో మెగా గేమ్స్‌లో ఒకే రోజు 8 పసిడి పతకాలతో పండగ చేసుకున్న భారత్ పట్టికలో టాప్-5లోకి దూసుకొచ్చింది.

గ్లాస్గో: భారీ అంచనాలతో బరిలోకి దిగిన భారత బాక్సర్లు కామన్వెల్త్ గేమ్స్‌లో పసిడి పతకాల పంట పండిచారు. శనివారం మధ్యాహ్నం ప్రీతి పవార్ ఆరంభించిన గోల్డెన్ పంచ్.. రాత్రి అంకుశ్ పంఘల్ తెచ్చిన ఆఖరి బంగారు పతకం వరకూ కొనసాగింది. జైస్మిన్ లంబోరియా, సాక్షి చౌదరి, ప్రియ ఘంగాస్ , అరుంధతి చౌదరి, సచిన్ సివాచ్ కూడా పసిడి పతకాలకు గురిపెట్టగా.. ఒలింపిక్ మెడలిస్ట్ లవ్లీనా బొర్గోహైన్, జాదుమణి సింగ్, నరేందర్ బెర్వాల్ రజతాలు తీసుకొచ్చారు. కామన్వెల్త్ చరిత్రలో భారత బాక్సర్లకు ఇదే అత్యుత్తమ ప్రదర్శన. 2010, 2018, 2022 ఎడిషన్లలో మూడేసి స్వర్ణాలే ఇప్పటిదాకా రికార్డు కాగా.. గ్లాస్గోలో బాక్సర్లు ఆల్‌టైమ్ రికార్డు సృష్టించారు.

## పవర్‌ఫుల్ పంచ్‌లు

బాక్సింగ్‌లో ప్రీతి పవార్ భారత్‌కు తొలి స్వర్ణాన్ని అందించింది. మహిళల 54 కేజీ ఫైనల్లో 22 ఏండ్ల ప్రీతి 5-0తో కెనడాకు చెందిన స్కార్లెట్ డెల్గాడోను చిత్తు చేసింది. ఆరంభం నుంచే ప్రత్యర్థిపై పంచ్‌ల వర్షం కురిపించిన ప్రపంచ మూడో ర్యాంకర్ ప్రీతి, ఏకపక్షంగా బౌట్‌ను గెలుచుకుంది. ప్రపంచ చాంపియన్ జైస్మిన్ (57 కేజీ) 5-0 తేడాతో నార్తర్న్ ఐర్లాండ్‌కు చెందిన డిఫెండింగ్ చాంప్ మైకేలా వాల్ష్‌ను ఓడించింది. తొలి రౌండ్‌లో గట్టి పోటీ ఎదురైనప్పటికీ, రెండో రౌండ్ నుంచి జైస్మిన్ పంచ్‌ల దెబ్బకు ప్రత్యర్థి వద్ద సమాధానం లేకుండా పోయింది. సాక్షి (51 కేజీ) కూడా 5-0తో రూబీ వైట్ (ఇంగ్లండ్)పై తిరుగులేని విజయాన్ని సాధించగా.. ఉత్కంఠగా సాగిన 60 కేజీ ఫైనల్లో ప్రియ 4-1తో మేరీ బాతౌల్ (కెనడా)పై పైచేయి సాధించింది. ఇక, 70కేజీ ఫైనల్లో అరుంధతి 5-0తో ఇంగ్లండ్ బాక్సర్ చాంటెల్లె రీడ్‌ను చిత్తు చిత్తుగా ఓడించింది.

## సచిన్ సూపర్

భారత బాక్సర్లు తలపడ్డ ఫైనల్ బౌట్లలో సచిన్ సివాచ్ పోరు హైలైట్‌గా నిలిచింది. ఉత్కంఠగా సాగిన పురుషుల 60 కేజీల ఫైనల్లో సచిన్ 3-2తో నమీబియాకు చెందిన ట్రైఎగ్రైన్ మోర్నింగ్ నడెవెలోపై విజయం సాధించాడు. తొలి రెండు రౌండ్లలో తేలిపోయిన సచిన్ ఆఖరి రౌండ్‌లో మ్యాజిక్ చేశాడు. తుది మూడు నిమిషాల్లో ప్రత్యర్థిపై పంచ్‌ల వర్షంతో విరుచుకుపడి స్టాండింగ్ కౌంట్ సాధిస్తూ స్వర్ణాన్ని ముద్దాడాడు. 80 కేజీ ఫైట్‌లో అంకుశ్ 4-1తో షిటు (ఇంగ్లండ్)ను ఓడించాడు. జాదుమణి (55కేజీ)తో పాటు చివర్లో నరేందర్ (০90 కేజీ) ఫైనల్లో ఓడి పతక పంచ్‌లకు ముగింపు పలికాడు.

## లవ్లీనాకు షాక్

స్టార్ బాక్సర్, ఒలింపిక్ మెడలిస్ట్ లవ్లీనా బొర్గోహైన్‌కు షాక్ తగిలింది. హోరాహోరీగా సాగిన మహిళల 75 కేజీ ఫైనల్ బౌట్‌లో లవ్లీనా 1-4తో ఆస్ట్రేలియాకు చెందిన ఎమ్మా సూ చేతిలో ఓడిపోయింది.

## ట్రిపుల్ జంప్‌లో డబుల్ ధమాకా

పురుషుల ట్రిపుల్ జంప్ ఫైనల్లో భారత అథ్లెట్లు సంచలన ప్రదర్శన చేశారు. ఆసియా క్రీడల కాంస్య విజేత ప్రవీణ్ చిత్రవేల్ 16.58 మీటర్ల దూరం దూకి రజత పతకాన్ని సొంతం చేసుకున్నాడు. సెల్వ ప్రభు తిరుమారన్ 16.52 మీటర్ల దూరం జంప్ చేసి కాంస్యం దక్కించుకున్నాడు. అంతర్జాతీయ స్థాయిలో అతనికిదే తొలి మేజర్ మెడల్. జమైకాకు చెందిన జోర్డాన్ స్కాట్ (16.72 మీటర్లు) స్వర్ణం సాధించాడు.

## తేజస్విన్, గుల్వీర్ కొత్త చరిత్ర

మెగా గేమ్స్‌లో భారత అథ్లెట్లు తేజస్విన్ శంకర్, గుల్వీర్ సింగ్ సరికొత్త చరిత్ర సృష్టించారు.మోకాలి గాయంతో బాధపడుతున్నప్పటికీ అసాధారణ పట్టుదలతో పోరాడిన తేజస్విన్ డెకాథ్లాన్ విభాగంలో కాంస్యం నెగ్గి ఈ ఘనత సాధించిన భారత తొలి అథ్లెట్‌గా రికార్డులకెక్కాడు. రెండు రోజుల పాటు సాగిన అత్యంత కఠినమైన 10 ఈవెంట్ల డెకాథాన్‌లో తేజస్విన్ మొత్తం 7,976 పాయింట్లు సాధించి మూడో స్థానంలో నిలిచాడు. మరోవైపు గుల్వీర్ సింగ్ 5000 మీటర్ల పరుగును 13 నిమిషాల 24.95 సెకండ్లలో ముగించి కాంస్యం నెగ్గిన భారత తొలి అథ్లెట్‌గా నిలిచాడు. ఈ గేమ్స్‌లో తనకు ఇది రెండో మెడల్. 10 వేల మీటర్ల పరుగులోనూ కంచు పతకం గెలిచాడు.

## జూడోలో మరో పతకం

భారత జుడోకాలు అద్భుత ప్రదర్శనను కొనసాగిస్తున్నారు. మహిళల 63 కేజీల విభాగంలో ఉన్నతి శర్మ కాంస్య పతకాన్ని కొల్లగొట్టింది. కాంస్య పతక పోరులో ఉన్నతి 1 నిమిషం 7 సెకన్లలోనే ఇప్పాన్ (ఉత్తమ స్కోరు) పాయింట్‌తో దక్షిణాఫ్రికాకు చెందిన స్కై నోస్టర్‌ను చిత్తు చేసి విజయాన్ని ఖాయం చేసుకుంది. జూడోలో భారత్‌కు ఇది నాలుగో పతకం.పురుషుల 81 కేజీల కాంస్య పతక పోరులో హర్ష్ టోకస్.. ఆస్ట్రేలియాకు చెందిన కీషిన్ ఒచి చేతిలో ఇప్పాన్ ద్వారా ఓటమి పాలై ఐదో స్థానంతో సరిపెట్టుకున్నాడు.

## చాంపియన్ సిపాయి

కామన్వెల్త్ పారా షాట్‌పుట్‌లో స్వర్ణం సాధించి, ఈ విభాగంలో దేశానికి తొలి పసిడి అందించిన 43 ఏండ్ల హవిల్దార్ సోమన్ రాణా జీవిత ప్రయాణం అత్యంత స్ఫూర్తిదాయకం.

---



సెల్ఫీలు ఇవ్వలేను క్షమించండి! సినీతారలు బయట కనిపిస్తే జనాలు ఫొటోల కోసం ఎగబడటం సర్వసాధారణం. ఈ విషయంలో కొందరు హీరోయిన్లు సహకరిస్తే, మరికొందరు పట్టించుకోకుండా వెళ్లిపోతుంటారు. ఇంకొందరైతే జనాలపై కోపాన్ని ప్రదర్శిస్తుంటారు. తాజాగా ప్రియాంక చోప్రాకు కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైంది.

# సెల్ఫీలు ఇవ్వలేను క్షమించండి!

సినీతారలు బయట కనిపిస్తే జనాలు ఫొటోల కోసం ఎగబడటం సర్వసాధారణం. ఈ విషయంలో కొందరు హీరోయిన్లు సహకరిస్తే, మరికొందరు పట్టించుకోకుండా వెళ్లిపోతుంటారు. ఇంకొందరైతే జనాలపై కోపాన్ని ప్రదర్శిస్తుంటారు. తాజాగా ప్రియాంక చోప్రాకు కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైంది. ముంబై ఏయిర్‌పోర్ట్‌లో తన కుమార్తెను ఎత్తుకుని సడెన్ ఎంట్రీ ఇచ్చారు ప్రియాంక చోప్రా. ఒక్కసారిగా ప్రియాంకను చూడగానే సెల్ఫీల కోసం జనం ఎగబడ్డారు. కానీ వారిపై ప్రియాంక కోపగించుకోలేదు. అందుకని సెల్ఫీలు కూడా ఇవ్వలేదు. ఒక్కక్షణం అగి.. 'నేను నా పాపతో ఉన్నాను. ఇప్పుడు సెల్ఫీలు ఇవ్వలేను.. క్షమించండి' అని చిరునవ్వుతో మర్యాదగా జనానికి నచ్చజెప్పి, అక్కడ్నుంచి చరచరా వెళ్లిపోయింది. ఈ విషయంలో ప్రియాంక ప్రవర్తన అక్కడున్న వారందరికీ బాగా నచ్చింది. అంతర్జాతీయంగా కీర్తి గడించి కూడా ఇంత ఒదిగి ఉండటం సామాన్యమైన విషయం కాదంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# ఓమై గాడ్.. అన్నా ఇది నువ్వేనా..! సమంతతో ఉన్నఈ హీరో ఎవరో గుర్తుపట్టారా.? ఇప్పుడు తెలుగులో తోపు

సామ్ కు బెస్ట్ ఫ్రెండ్ ఎవరు అంటే టక్కున చెప్పే పేరు చిన్మయి శ్రీపాద. చిన్మయి గ్రేట్ సింగర్.. ఇండస్ట్రీలో ఎన్నో అద్భుతమైన సాంగ్స్ ఆలపించింది. ఈ ఇద్దరూ సమయం దొరికినప్పుడు కలిసి ఎంజాయ్ చేస్తూ ఉంటారు. చిన్మయి ఫ్యామిలీతో సమంత చాలా క్లోజ్ గా ఉంటుంది. చిన్మయి భర్త రాహుల్ కూడా సమంతకు మంచి స్నేహితుడు. రాహుల్ రవీంద్రన్ గురించి తెలిసే ఉంటుంది. ఒకప్పుడు హీరోగా చేసి ఇప్పుడు దర్శకుడిగా సినిమాలు చేసి మెప్పిస్తున్నాడు. అందాల రాక్షసి సినిమాతో హీరోగా పరిచయం అయ్యాడు రాహుల్. పలు సినిమాల్లో హీరోగా నటించినప్పటికీ.. ఆశించిన స్థాయిలో క్రేజ్ సొంతం చేసుకోలేకపోయాడు. ఆ తర్వాత కొన్ని సినిమాల్లో సహాయక పాత్రల్లో నటించాడు. ఇప్పటికీ నటిస్తున్నాడు. దర్శకుడిగా మరి చిలసౌ, ఇటీవల రశ్మికతో గర్ల్ ఫ్రెండ్ సినిమాలు చేశాడు.





# సనాతన ధర్మమే మన జీవన విధానం

**బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ**

**కోరుట్ల, ఆగస్టు 1 (ప్రజాతీర్పు )**

సనాతన ధర్మమే భారతీయుల జీవన విధానమని శృంగేరి శారదాపీఠ ఆస్థాన పౌరాణికులు, పురాణ ప్రవక్త బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ అన్నారు. సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అష్టాదశ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞంలో భాగంగా ఏడవ అనుగ్రహంగా శ్రీ బ్రహ్మ మహాపురాణ ప్రవచన సప్తాహం శనివారం కోరుట్ల వాసవి కళ్యాణ భవన్‌లో ఘనంగా ప్రారంభమైంది.ఈ సందర్భంగా మహేశ్వర శర్మ మాట్లాడుతూ బ్రహ్మదేవుడు వివరించినందున దీనికి బ్రహ్మ మహాపురాణం అనే పేరు వచ్చిందన్నారు. వ్యాస మహర్షి 132 అధ్యాయాల రూపంలో సనాతన వంశాల ఇతివృత్తంతో పాటు భాగవతంలోని పలు ఘట్టాలను ఈ పురాణంలో పొందుపరిచారని తెలిపారు. బ్రహ్మలోకంలో జరిగిన చర్చలో బ్రహ్మదేవుడు వివరించిన జ్ఞానాన్ని వ్యాస మహర్షి అనుగ్రహించగా, సూతమహర్షి శౌనకాది మహామునులకు వివరించిన విధానమే బ్రహ్మపురాణమన్నారు. మానవ జీవన విధానానికి అవసరమైన ఆధ్యాత్మిక, నైతిక జ్ఞానాన్ని అందించేవే అష్టాదశ మహాపురాణాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సనాతన ధర్మ ప్రచార సమితి సభ్యులు, భక్తులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.




# విద్యార్థుల్లో ప్రజాస్వామ్య చైతన్యం పెంపొందించేందుకు కాకతీయ హై స్కూల్‌లో మాక్ ఎన్నికలు

**మంథని, ఆగస్టు-01 (ప్రజాతీర్పు)**

విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు పెంపొందించడం, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించడం లక్ష్యంగా కాకతీయ హై స్కూల్‌లో శనివారం మాక్ ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల సంఘం నిర్వహించే ఎన్నికల తరహాలోనే నామినేషన్ల దాఖలు, ప్రచారం, రహస్య ఓటింగ్, బ్యాలెట్ బాక్స్ ద్వారా ఓటింగ్, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వంటి అన్ని దశలను విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు. ప్రతి విద్యార్థి తన ఓటు హక్కును వినియోగిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఎన్నికల్లో హెడ్ బాయ్‌గా బి. కౌశిక్, హెడ్ గర్ల్‌గా విశ్వశ్రీ, స్పోర్ట్స్ సెక్రటరీగా ఓంకార్, డిప్యూటీ హెడ్ బాయ్‌గా శ్రీ నాగచైతన్య, డిప్యూటీ హెడ్ గర్ల్‌గా అంజలి ప్రియ ఎన్నికయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సామాజిక కార్యకర్త కనుకుంట్ల స్వామి భారత ఎన్నికల వ్యవస్థ, ఎన్నికల నిర్వహణ విధానం, ఓటు హక్కు ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ.. చిన్నప్పటి నుంచే విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థ, ఓటు హక్కు విలువ, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాల్సిన అవసరంపై అవగాహన కల్పించేందుకే ఈ మాక్ ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా తెలుసుకుని, ఓటు విలువను అర్థం చేసుకున్నారని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో చైతన్యవంతమైన పౌరులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని మాక్ ఎన్నికలను విజయవంతం చేశారు.



# సుందరగిరిలో కూరగాయల మార్కెట్ ఏర్పాటు పాలకవర్గం

**హుస్నాబాద్ ఆగస్టు 01 రవీందర్ ప్రజా తీర్పు**

చిగురుమామిడి మండలం సుందరగిరి లో ఏర్పాటు చేసిన కూరగాయల మార్కెట్ ను శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద ప్రారంభించారు.ఈ కూరగాయల మార్కెట్ ను పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ....గ్రామస్తులకు తాజా కూరగాయలు ఒకే చోట,అందుబాటు ధరల్లోకి తీసుకురావాలనే ఉద్దేశంతోనే ఈ మార్కెట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా దూరప్రాంతాలకు వెళ్లే పనిలేకుండా గ్రామ ప్రజలతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. స్థానిక మార్కెట్ వల్ల గ్రామస్థులకు రవాణా ఖర్చులతో పాటు సమయం కూడా ఆదా అవుతుందన్నారు. నూతన మార్కెట్ ప్రారంభం పట్ల గ్రామ ప్రజలు, వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు,వార్డు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్,గ్రామ పంచాయతీ కార్యదర్శి గొల్లోని సంపత్,ఉపసర్పంచ్ మెడబోయిన రాజు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓరుగంటి భారతీదేవి,వార్డు సభ్యులు పెసరి ప్రమీల శ్రీనివాస్,మంథన ప్రియాంక మహేందర్,ఎనగందుల రాజేశ్వరి లక్ష్మణ్,శ్రీమూర్తి శ్రీనివాస్,పెసరు రాధాకృష్ణ,కవాటి మంజుల అనిల్, కుమార్,న్యాయవాది బాకం సంపత్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020